# తెలంగాణ కెరటం

TELANGANA KERATAM

తెలుగు దిన పత్రిక

TELUGU DAILY

కామారెడ్డి
సంపుటి: 2 సంచిక: 239

ఆదివారం,
జూన్ 30, 2024

పేజీలు: 8
వెల: రూ.3/-

PUBLISHED FROM HYDERABAD, NALGONDA, KARIMNAGAR, WARANGAL, KHAMMAM, VIJAYAWADA, VISHAKHAPATNAM, TIRUPATI




## బీజేపీలో కనిపించని జోష్?

- ఆపరేషన్ ఆకర్ష్‌తో దూకుడు పెంచిన కాంగ్రెస్
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటూ.. పార్టీ బలం పెంచుకునే పనిలో పడింది కాంగ్రెస్
- తెలంగాణలో 8 లోక్ సభ స్థానాలు గెలిచిన జోష్ లో ఉన్న బీజేపీ ప్లాన్ ఏంటీ ?
- కేంద్ర మంత్రిగా, రాష్ట్ర సారథిగా ద్యూయల్ రోల్ ప్లే చేస్తున్న కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుంటారా ?
- కొత్త సారథి వచ్చే వరకు బీజేపీలో ఆపరేషన్ ఆకర్ష్ లేనట్టేనా..?
- మొన్నటి దాకా కేంద్రమంత్రి పదవి ఎవరికా అనే చర్చ జరిగితే ఇప్పుడు అదంతా కొత్త సారథి ఎవరా అనే దాని చుట్టు తిరుగుతోంది.

**హైదరాబాద్**

రాష్ట్రంలో ఆపరేషన్ ఆకర్ష్ తో కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఒక్కొక్కరిని చేర్చుకుంటూ.. కాంగ్రెస్ పార్టీ బలం పెంచుకునే పనిలో పడింది. తెలంగాణలో 8 లోక్ సభ స్థానాలు గెలిచిన జోష్ లో ఉన్న బీజేపీ ప్లాన్ ఏంటీ ? కేంద్ర మంత్రిగా, రాష్ట్ర సారథిగా ద్యూయల్ రోల్ ప్లే చేస్తున్న కిషన్ రెడ్డి, రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పుకుంటారా ? కొత్త సారథి వచ్చే వరకు బీజేపీలో ఆపరేషన్ ఆకర్ష్ లేనట్టేనా..? అసలు బీజేపీ వైపు ఎవరైన ఎమ్మెల్యేలు చూస్తున్నారా..? చూస్తున్న వారికి వస్తోన్న అడ్డంకులేంటి ?తెలంగాణ బీజేపీలో మొన్నటి దాకా కేంద్రమంత్రి పదవి ఎవరికా అనే చర్చ జరిగితే ఇప్పుడు అదంతా కొత్త సారథి ఎవరా అనే దాని చుట్టు తిరుగుతోంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న కిషన్ రెడ్డి, పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో బిజీ అయ్యారు. కేంద్రమంత్రిగా రెండో సారి బాధ్యతలు చేపట్టడమే కాకుండా కిషన్ రెడ్డికి జమ్మూకాశ్మీర్ పార్టీ ఎన్నికల ఇంఛార్జ్‌గా నియమించారు. దాదాపుగా 20 రోజుల పాటు రాష్ట్రానికి దూరంగా ఉండనున్నారు. రాష్ట్ర పార్టీ బాధ్యతల నుంచి తప్పించాలని ఇప్పటికే అధిష్టానానికి కిషన్ రెడ్డి విన్నవించుకున్నారు. ఈ నేపథ్యంలో పార్టీకి కొత్త సారథి నియామకం తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. త్వరలోనే బీజేపీ తెలంగాణ అధ్యక్ష నియామకం జరిగే అవకాశాలున్నాయని ప్రచారం జరుగుతోంది. టీబీజేపీ పగ్గాలు ఎవరికి చిక్కుతాయో అంతుచిక్కకపోవడంతో క్యాడర్‌లో స్తబ్ధత కనిపిస్తోంది. దానికి తోడుగా పార్టీలో పాత, కొత్త వివాదం కొనసాగుతోంది. పాత నేతలకే పార్టీ బాధ్యతలు అప్పగించాలని కొందరు డిమాండ్ చేస్తుండగా, కండువా కప్పుకున్న రోజు నుంచే పార్టీ కార్యకర్త అనే విషయాన్ని విస్మరించవద్దని

## హెరిటేజ్ సిటీగా వరంగల్



- ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలి
- భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలి
- నేషనల్ హైవే నుంచి నేషనల్ హైవేకు కనెక్ట్ అయ్యేలా ఔటర్ రింగ్ రోడ్డు ఉండాలి
- హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి

**వరంగల్**

హెరిటేజ్ సిటీగా వరంగల్ నగరాన్ని అభివృద్ధి చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హన్మకొండ కలెక్టరేట్‌లో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు అభివృద్ధి పనుల పురోగతి, చేపట్టాల్సిన పనులపై అధికారులు, ప్రజాప్రతినిధులతో సీఎం సమీక్షిస్తున్నారు. నగరాభివృద్ధికి సంబంధించి ఇన్‌చార్జి మంత్రి ప్రతీ 20రోజులకోసారి సమీక్ష నిర్వహించాలన్నారు. మామునూరు ఎయిర్ పోర్ట్‌పై సైతం సమీక్షిస్తున్నారు. సీఎస్‌తో పాటు డీజీపీ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ హైదరాబాద్‌తో సమానంగా వరంగల్‌ను అభివృద్ధి చేయాలన్నారు. ఇన్నర్, ఔటర్‌రింగ్ రోడ్డుకు సంబంధించి భూసేకరణ పూర్తి చేయాలని సూచించారు. భూసేకరణకు అవసరమయ్యే నిధులకు సంబంధించి పూర్తి వివరాలు అందించాలని ఆదేశించారు. నేషనల్ హైవే నుంచి



## బీజేపీకి సమయం ఆసన్నమైంది

- రాష్ట్రంలో బీజేపీ పూర్తిగా తుడిచి పెట్టుకు పోతుంది
- తమపై కుట్ర పన్నిన వారికి తగిన విధంగా సమాధానం చెబుదాం
- తన మద్దతుదారులకు మాజీ సీఎం హేమంత్ సోరెన్ పిలుపు
- భారతదేశంలో సామాజిక నిర్మాణాన్ని నాశనం చేసేందుకు బీజేపీ ప్రయత్నించింది

## కొండగట్టుకు ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్



- అంజన్నను దర్శించుకున్న ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌ను చేసేందుకు భారీగా ఆలయానికి తరలివచ్చిన స్థానికులు
- ఏపీ ఎన్నికల్లో అఖండ విజయం సాధించడంతో వారాహి అమ్మవారి దీక్షను చేపట్టిన పవన్ కల్యాణ్
- 11 రోజుల పాటు నిష్టతో ఈ దీక్షను పాటించనున్న ఏపీ డిప్యూటీ సీఎం

**కొండగట్టు**

ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కొండగట్టు ఆంజనేయ స్వామిని దర్శించుకున్నారు. హైదరాబాద్ నుంచి రోడ్డుమార్గంలో కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌కు ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆయన ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. డిప్యూటీ సీఎం హోదాలో తొలిసారి కొండగట్టుకు వచ్చిన పవన్ కల్యాణ్‌ను చేసేందుకు స్థానికులు భారీగా ఆలయానికి తరలివచ్చారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ

## భద్రాచలం-ఏటూరు నాగారం 4 లైన్ హైవేకు ప్రతిపాదనలు చేశాం



- విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు వెల్లడి
- ఖమ్మం చుట్టూ రింగ్ రోడ్డు నిర్మాణానికి గతంలోనే ప్రతిపాదనలు చేసినట్లు వెల్లడి
- భద్రాచలం పట్టణంలో కొన్ని రోడ్ల విస్తరణకు ఆమోదం లభించిందన్న మంత్రి

**హైదరాబాద్**

భద్రాచలం-ఏటూరు నాగారం 4 వరుసల హైవేకు ప్రతిపాదనలు చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... విజయవాడ-జగదల్‌పూర్ హైవే విషయంలో కొన్ని మార్పులు చేయాలని కేంద్రాన్ని కోరినట్లు చెప్పారు. ఖమ్మం జిల్లాలో కొన్ని గ్రామాల మీదుగా హైవే వెళ్తున్నందున బైపాస్ రోడ్డు

## మోదీని, బీజేపీని ఓడించాలని అంతర్జాతీయ శక్తుల కుట్ర

- సికింద్రాబాద్ పరిధిలో రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో వ్యతిరేక శక్తులు ఏకమయ్యాయని ఆగ్రహం
- నాంపల్లిలో కాంగ్రెస్ కోసం మజ్లిస్ పని చేసిందని ఆరోపణ
- నెహ్రూ తర్వాత వరుసగా మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని వ్యాఖ్య

**సికింద్రాబాద్**

సార్వత్రిక ఎన్నికల్లో నరేంద్రమోదీని, బీజేపీని ఓడించాలని దేశవ్యాప్తంగా అంతర్జాతీయ శక్తులు కుట్రలు పన్నాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. సికింద్రాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గంలో బీజేపీ ముఖ్య నాయకులు, పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... బీజేపీ విజయం కోసం కృషి చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల్లో బీజేపీ కార్యకర్తలు ఎంతో కష్టపడ్డారన్నారు. సికింద్రాబాద్ లోక్ సభ నియోజకవర్గంలోని రెండు అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ వ్యతిరేక శక్తులు



## ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి నియోజకవర్గ గ్రామాల మండల ఇన్చార్జి అధ్యక్షుడు మద్దికుంట నర్సాగౌడ్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: అన్నారం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కామారెడ్డి మండల నియోజకవర్గం గ్రామాల మండల అధ్యక్షులు మద్దికుంట నర్సాగౌడ్.గత కొద్దీ రోజుల క్రితం చనిపోయిన. సుద్దల చిన్న సాయిలు మరియు రెడ్డిపేట బాలరాజ్. కుటుంబాల కు ఆర్థిక సహాయం చేయడం జరిగింది. తనవంతుగా ఇద్దరికీ చెరో 2000. మరియు 25 కిలోల చొప్పున బియ్యం సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా మైనారిటీ ప్రధాన కార్యదర్శి. సల్మాన్. మండల యూత్ నాయకులు దయానంద్. గ్రామ ఉపాధక్షులు కిసరి లక్ష్మణ్. గ్రామ ప్రధాన కార్యదర్శి. కూడలి ఎల్లం.ఎంపీటీసీ. గంగ రెడ్డి సీనియర్ నాయకులు. షాదుల్. పంగ రాజాం.దేవుపల్లి చంద్రం.కుమ్మరి బాలరాజ్. మంగలి రామస్వామి.గ్రామ యూత్ ఉపాధ్యక్షలు. నమ్మిలే రాజు. యూత్ నాయకులు కూడలి స్వామి. ఒడ్డె రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రేపు పోలవరంకు అంతర్జాతీయ నిపుణుల బృందం



పోలవరం ప్రాజెక్టుకు అంతర్జాతీయ నిపుణుల బృందం ఆదివారం పర్యటించనుంది. నాలుగు రోజుల పాటు పోలవరం ప్రాజెక్టను పరిశీలించనున్నారు. ప్రాజెక్టుపై నివేదికను తయారు చేయనున్నారు.

## ధర్మపురి శ్రీనివాస్ భౌతిక కాయానికి

### నివాళులర్పించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: హైదరాబాద్: జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో డి శ్రీనివాస్ భౌతికకాయం ఉంచారు. డి శ్రీనివాస్ పార్థివ దేహానికి షబ్బీర్ అలీ సందర్శించి భౌతిక కాయం వద్ద పుష్ప గుచ్చము వుంచి నివాళులర్పించారు డిఎస్ మృతి పట్ల సంతాపం తెలిపారు. చాలా బాధకర మైన విషయమని పేర్కొన్నారు. మేమిద్దరం ఒకే జిల్లాకు చెంది వాళ్ళం అన్నదమ్ముల ఉండేవాళ్ళమని గుర్తు చేసుకున్నారు కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవ చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్ష పదవి చెప్పటి రెండు పర్యాయాలు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడానికి కీలక భూమిక పోషించారని గుర్తు చేసుకున్నారు.

## శ్రీ డి శ్రీనివాస్ గారి పార్థివదేహానికి నివాళులు అర్పించిన నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి




తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 29: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గం మాజీ మంత్రివర్యులు. శ్రీ డి శ్రీనివాస్ రెండు సార్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో తీసుకురావడం లో కీలక పాత్ర పోషించిన రాజకీయ కృహావృద్దులు శ్రీ డి శ్రీనివాస్ గారి మరణ వార్త తెలియగానే నారాయణఖేడ్ శాసన సభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి హైదరాబాద్ లోని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో డి శ్రీనివాస్ గారి భౌతిక కాయం ఉంచారు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మరియు సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి తో కలిసి వెళ్లి ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించారు. అనంతరం శాసన సభ్యులు మాట్లాడుతూ రాజకీయాల్లో ఆయన చేసిన సేవ ఎన్నటికీ మరువలేనిది అని.మాలాంటి ఎంతో మంది యువ ఎమ్మెల్యేలకు ఆయనో గురువు లాంటి వారని అన్నారు. గతంలో ఆయన రాష్ట్రానికి చేసిన సేవ ఎన్నటికీ మరువలేనిది అని ఆయన మరణం తెలంగాణ రాష్ట్రానికి తీరని లోటని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నని తెలియచేసారు.

## దున్నపోతుకు వినతిపత్రం అందజేసిన ఏబీవీపీ నాయకులు

- మెదక్ జిల్లా డీఈఓ పనితీరు దున్నపోత ప్రవర్తనలా ఉంది
- ఎబివిపి స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శశికాంత్.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: మెదక్ జిల్లాలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని అనేకసార్లు డిఈఓ ని విన్నవించుకున్న చరవాణిల ద్వారా సమాచారం ఇచ్చిన ఎలాంటి స్పందన లేకుండా పోయింది విద్యా సంవత్సరం మొదలైన 20 రోజుల నుండి ఒక ప్రభుత్వ పాఠశాలను కూడా సందర్శించి సరైన సదుపాయాలు ఏర్పాటు చేసిన దాఖలాలు లేవు అలాగే ప్రైవేటు పాఠశాలలలో అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్న ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా పుస్తకాలను విక్రయిస్తున్న ఇప్పటివరకు ఒక్క యాజమాన్యం మీద కూడా చర్యలు తీసుకోలేదు ఈరోజు జిల్లా విద్యాధికారి బాధ్యతలో కూర్చొని విద్యారంగానికి సంబంధించిన ఎలాంటి విషయం పట్టించుకోకుండా ప్రైవేటు విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్నాడు కాబట్టి అతని యొక్క ప్రవర్తన తీరు అతని యొక్క పనితీరు దున్నపోతుల దున్నపోతు మీద వర్షం పడ్డట్టుగా ఉన్నది కాబట్టి ఏబీవీపీ దీన్ని తీవ్రంగా ఖండిస్తూ శనివారం దున్నపోతుకు వినతిపత్రం అందజేసి నిరసన వ్యక్తం చేయడం జరుగుతుంది ఈరోజు ప్రభుత్వం మెగా డీఎస్సీ అని చెప్పి కేవలం 11 వేల పోస్టుల భర్తీకి నాంది పలికి మిగతా ఖాళీగా ఉన్న పోస్టులను మరిచిపోయి మా వల్లే ఉద్యోగాలు ఇవ్వడం సాధ్యమైందని ప్రగల్బాలు పలుకుతుంది దీనిని ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది ఎందుకంటే గతంలో ఉన్న ప్రభుత్వాన్ని ప్రశ్నించిన రేవంత్ సర్కార్ ఈరోజు వారి అడుగుజాడల్లో నడుస్తూ ఆ రకంగానే పరిపాలనను కొనసాగిస్తుంది కాబట్టి దీనిని ఉపసంహరించుకొని డీఎస్సీ పేరుతో పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేటు పాఠశాలలు ఫీజుల పేరుతో విద్యార్థుల తల్లిదండ్రులను రక్తమును జలగల్లా పీడిస్తున్న విద్యాధికారుల చీమకుట్టినట్టుగా కూడా ప్రవర్తించడం లేదు కాబట్టి ఇప్పటికైనా సోయిలోకి వచ్చి ప్రైవేటు పాఠశాలలో జరుగుతున్న పుస్తకాల అమ్మకాన్ని ఆపివేయాలి ప్రతి యాజమాన్యం ఫీ స్ట్రక్చర్ను మెయింటైన్ చేసే విధంగా ఆదేశాలు అందజేయాలని ఏబీవీపీ డిమాండ్ చేస్తుంది లేనిచో ఇలాంటి శాంతియుతంగా కాకుండా ఆందోళన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించే విధంగా కార్యచరణ చేపడతామని హెచ్చరిస్తున్నాం ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రశాంత్ ఏబీవీపీ నాయకులు సంపత్ నగర సంయుక్త కార్యదర్శి ప్రణయ్ భరత్ అరవింద్ ప్రసాద్ దుర్గా ప్రసాద్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చికెన్ వ్యర్థ పదార్థాల సేకరణ దందా నడుపుతున్నది ఎవరు?



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: నేడు రోజు జరిగే సాధారణ సమావేశం లో కౌన్సిలర్లు దీనిపై చర్చించి తీర్మానం చేయాలని ప్రజల తరఫున కోరుతున్నాము గత కొన్ని సంవత్సరాలుగా వనపర్తి లోని దాదాపు వంద చికెన్ షాపులు వేస్టేజ్ ని కర్నూలుకు చెందిన ఒక వ్యాపారి వనపర్తి లోని ప్రతి షాపుకు నెలకు మూడు వందలచొప్పున తీసుకుంటూ ఆ మొత్తం వ్యర్థ పదార్థాన్ని తీసుకెళ్లి చేపల చెరువులకు మరియు పందుల యజమానులకు పెద్ద మొత్తంలో అమ్ముతూ సొమ్ము చేసుకుని వాటిల్లో కొద్దిగా మున్సిపాలిటీ అధికారులకు, కొందరు ప్రజాప్రతినిధులకు ముట్టజెప్పుతున్నట్లు కొన్ని షాపుల ద్వారా తెలిసిన సమాచారం. ప్రజలకు చెత్త సేకరణకు డబ్బులు తీసుకునే పాలకవర్గం చికెన్ వివిధ పదార్థాలను ఎందుకు వదిలేస్తున్నట్లు సమాధానం చెప్పాలి. అందరూ తేలికగా తీసుకుంటే ప్రమాదమే ఎందుకంటే ఇది చేపల చెరువులో వేయడం వల్ల అవి తిన్న చేపలు విష పదార్థాలుగా తయారవుతాయి ఇది చిన్నచిన్న పనులు అనుకుంటారు కానీ పెద్ద మొత్తంలో ఆదాయం వచ్చే ఈ వ్యర్థ పదార్థాల సేకరణ కర్నూలు వారికి ఎవరిచ్చారు డబ్బులు ఎవరు తీసుకుంటున్నారు ప్రజలకు మున్సిపల్ అధికారులు వివరించాలని. దీనిపై కలెక్టర్ చర్యలు తీసుకుని ఆ కాంట్రాక్టర్ టెండర్ ద్వారా ఇవ్వడంతో మున్సిపాలిటీకి ఆదాయం వస్తుందని ఐక్యవేదిక డిమాండ్ చేస్తుంది. ఇది చిన్న విషయంగా అనిపిస్తుంది కానీ ఇందులో దాదాపు పది మంది చేతులకు పెద్ద ఎత్తున కమిషన్లు ముట్టజెప్పుతున్నారు అని తెలుస్తుంది. ఇలాంటి పలు బాగోతాలు ముందు ముందు ప్రజల ముందు ఉంచుతాము

## ఢిల్లీలో బండి సంజయ్ కు అభినందనలు తెలిపిన పంజ విజయ్ కుమార్.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ అధికార కార్యాలయంలో శనివారం రోజు ఉదయం కరీంనగర్ ఎంపి,కేంద్ర హెూం సహాయ మంత్రివర్యులుగా ప్రమాణ స్వీకారం చేసిన బండి సంజయ్ ని మొదటిసారిగా ఆయన అధికార కార్యాలయంలో మెదక్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి, నిజాంపేట జడ్పీటీసీ సభ్యుడు పంజ విజయ్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలుపటం జరిగిందని రామాయంపేట పట్టణ బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్ తెలిపారు.

అదేవిధంగా మెదక్ లో బిజెపి పార్టీ పరిస్థితులు ఎలా ఉన్నాయని అడిగి తెలుసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు.మెదక్ లో పార్టీ జెండాని భుజాల మీద వేసుకుని ప్రతి కార్యకర్త నుండి నాయకుల వరకు పని చేసి అధికారంలోకి తీసుకురావాలని సూచించారని తెలిపారు.నీవు మెదక్ ఎమ్మెల్యే కావాలని పంజ విజయ్ కుమార్ ను కోరినట్లు ఆయన తెలిపారు.బిజెపి పార్టీ ఎల్లప్పుడుకార్యకర్తలకు,నాయకులకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారని ఆయన వెల్లడించారు.పంజ విజయ్ కుమార్ వెంట బిజెపి నాయకుడు శంకర్ గౌడ్,భరత్ కుమార్ ఉన్నట్లు ఆయన తెలియపరచారు.

## కామ్రేడ్ అంతయ్య ఆశయాలను లక్ష్యాలను సాధిస్తాం.

- సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్. దేశ నాయక్.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూలు జిల్లా ప్రతినిధి,(జూన్ 29): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండల పరిధిలోని సింగారం గ్రామంలో సిపిఎం పార్టీ అచ్చంపేట మండల కమిటీ ఆధ్వర్యంలో కామ్రేడ్ సాటు అంతయ్య 32వ వర్ధంతి సందర్భంగా శనివారం గ్రామంలో ర్యాలీ నిర్వహించి అంతయ్య అమర్ రహే అంతయ్యకు జోహార్లు అర్పిస్తూ స్తూపం వరకు ర్యాలీగా వెళ్లి అంతయ్య స్తూపం వద్ద బహిరంగ సభ నిర్వహించారు. ముందుగా అంతయ్య చిత్రపటానికి అంతయ్య తల్లి ఎల్లమ్మ, అంతయ్య కుమారుడు విజయ్ పూలతో నివాళులు అర్పించారు. గ్రామస్తులందరూ పూలతో నివాళులు అర్పించారు. అంతా 32 వ వర్ధంతి సందర్భంగా కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎల్ దేశ నాయక్ లు మాట్లాడుతూ కామ్రేడ్ సాటు అంతయ్య ఆశయాలను ముందుకు తీసుకపోవడానికి సింగారం గ్రామంలో ప్రతి ఒక్కరూ కంకణ బదులు కావాలని అన్నారు. గత 32 సంవత్సరాల క్రితం అచ్చంపేట నియోజకవర్గం ప్రాంతంలో కామ్రేడు అంతయ్య ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది దుర్మార్గులు నక్సలైట్లతో చేతులు కలిపి ఈ ప్రాంతంలో అంతయ్య ఉంటే మన ఆటలు సాగవని అంతయ్యను నడి ఊరిలో మధ్యరాత్రి కాల్చి చంపించారని అన్నారు అంతయ్య చనిపోయిన అంతయ్య ఆశయాన్ని ముందుకు తీసుకపోవడానికి చాలామంది సిపిఎం పార్టీ కార్యకర్తలు ముందుకు వస్తున్నారని అన్నారు. ప్రస్తుతం దేశంలో బిజెపి ప్రభుత్వం ఎన్నికల్లో 400 సీట్లు గెలుస్తామని ప్రచారం చేశారు.కానీ ఇండియా కూటమిలో ప్రధాన పాత్ర పోషించిన సిపిఎం పార్టీ ప్రభావం వల్ల నరేంద్ర మోడీ దూకుడుకు ముక్కుతాడు వేసి 240 సీట్ల మధ్యనే బిజెపి దూకుడు ఆగిపోవలసి వచ్చిందని అన్నారు. ఒకవేళ అదే జరిగితే ఈ దేశంలో ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనార్టీలకు రిజర్వేషన్లు ఉండేవి కావని, దాన్ని కూడా మార్చేవారని అన్నారు.ఇప్పుడు బిజెపి ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్లో, తెలుగుదేశం బీహార్లో నితీష్ కుమార్ పైన ఆధారపడి సంకీర్ణ ప్రభుత్వాన్ని నడపవలసి వస్తుందని అన్నారు. ఈ ప్రభుత్వము ఐదేళ్లు పూర్తి అధికారంలో ఉంటుందన్న గ్యారెంటీ లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. నరేంద్ర మోడీ ప్రచారంలో ఎక్కడ కూడా అభివృద్ధి మాటనే లేదని, ఏమైనా కులం పేరు మీద ,మతం పేరు మీద, ప్రజలను రెచ్చగొట్టి పబ్బం గడిపి రాజకీయాలు చేస్తున్నారు ఇప్పటికైనా ఇది మానుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల స్థలం ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు ఇస్తామని వాగ్దానం చేశారని, అవి నెరవేర్చాలని అన్నారు.

ఈ హామీలన్నీ నెరవేర్చకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో అంతయ్య కుమారుడు విజయ్ కుమార్, తల్లి ఎల్లమ్మ ,సిపిఎం పార్టీ సింగారం శాఖ కార్యదర్శి బక్కయ్య, సీనియర్ నాయకులు చిన్న అంజనేయలు, బొల్లు చిన్నయ్య, నీలం అంతయ్య, నీలం వెంకటయ్య ,మాజీ సర్పంచ్ బాల్ లింగయ్య, చంద్రు నాయక్ ,మహిళలు బుచ్చమ్మ, పార్వతమ్మ, కృష్ణమ్మ, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు వర్ధ%శీ% సైదులు, రాయచేడ్ గ్రామ సిపిఎం నాయకులు వెంకటయ్య, లింగమయ్య, బొమ్మనపల్లి సిపిఎం నాయకులు వీరయ్య, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## 19 ఏళ్లకే గిన్నిస్ వరల్డ్ రికార్డ్




మధ్యప్రదేశ్‌లోని మొరెనా నగరానికి చెందిన నందిని అగర్వాల్(19) పాఠశాల వయసులోనే రెండు తరగతుల్ని ఎగబాకి 13వ ఏట 10వ తరగతి.. 15వ ఏట ఇంటర్ పూర్తి చేసింది. అనంతరం 19వ ఏటలోనే ప్రపంచంలోనే అతి పిన్ని వయసులో మహిళా చార్టర్డ్ అకౌంటెంట్‌గా గిన్నిస్ వరల్డ్ రికార్డ్‌ను సొంతం చేసుకుంది.

ఇక 2021లో సీఏ పరీక్షల్లో మొదటి ర్యాంక్ సాధించి ప్రశంసలు పొందింది.

నందిని అగర్వాల్ 2021లో తన చార్టర్డ్ అకౌంటింగ్ ఫైనల్ పరీక్షలో 800కి 614 (76.75%) స్కోర్ చేసింది.

## వనపర్తి పట్టణంలో 20వ వార్డుకు చెందిన మండ్ల శంకరమ్మ మ రణించినందుకు ఎమ్మెల్యే ఆర్థిక సాయం



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి పట్టణంలో 20 వ వార్డుకు చెందిన మండ్ల ఈశ్వరమ్మ ఈరోజు మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ వైస్ చైర్మన్ పాకనటి కృష్ణయ్య ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా వనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయచందర్ కౌన్సిలర్ బి వెంకటేశ్వర్లు వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్ ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ తాడిపర్తి శంకరయ్య ,అందరు కలిసి మరణించిన మండ్ల ఈశ్వరమ్మ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది

### గ్యాస్ లీక్.. 8 మంది విద్యార్థులకు అస్వస్థత

కేరళలోని తాజాగా షాకింగ్ ఘటన జరిగింది. ర్ణాటక నుంచి కేరళలోని ఎర్నాకులం వెళ్తున్న ట్యాంకర్ లారీ నుంచి హైడ్రోక్లోరిక్ యాసిడ్ లీకైంది. రామాపురంలో ఆ ట్యాంకర్‌ను నిలుపడంతో ఆ ప్రాంతంలోని నర్సింగ్ కాలేజీకి చెందిన 8 మంది విద్యార్థులు అస్వస్థత చెందారు.

శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిపడ్డారు. దీంతో పరియారం మెడికల్ కాలేజీ ఆసుపత్రి, పజయంగడి ఆసుపత్రికి వారిని తరలించి చికిత్స అందించారు.

# బొగ్గు గనుల వేలం పాటను ఆపాలి.

**- బొగ్గు గనులను ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణికి అప్పగించాలి.**
**- సిపిఎం పార్టీ మండల కార్యదర్శి. మూడవత్ శంకర్ నాయక్.**



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి, (జూన్ 29): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గ బల్మూరు మండల కేంద్రంలో శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం ముందు మంచిర్యాల జిల్లా శ్రావణపల్లి బొగ్గు బ్లాక్ వేలం పాట ను ఆపాలని నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మూడవత్ శంకర్ నాయక్ మాట్లాడుతూ... కేంద్రంలో బిజెపి ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత బొగ్గు గనులను తెలంగాణ రాష్ట్రంలో ఉన్న బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేయాలని పూనుకోవడం సరైన నిర్ణయం కాదని వారన్నారు. ఇప్పటికే గత పది సంవత్సరాల నుండి బిజెపి ప్రభుత్వం దేశవ్యాప్తంగా 500 బొగ్గు బ్లాక్ లు ఉంటే ఇప్పటికే 300 బొగ్గు గనుల బ్లాకులను ప్రైవేటీకరణ చేయడం జరిగిందని అన్నారు. శ్రావణపల్లి బ్లాకు ను వేలంపాట వేయడం జరిగింది. ఈ వేలం పాటలో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పాల్గొనడం జరిగిందని, ఈ గనుల వేలంపాట వేయడాన్ని సిపిఎం పార్టీ పూర్తిగా వ్యతిరేకిస్తుందన్నారు. దీనివలన తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. కిషన్ రెడ్డి గనుల శాఖ మంత్రి పదవి చేపట్టగానే తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేశారని విమర్శించారు. కేంద్ర బిజెపి కూటమి ప్రభుత్వం బొగ్గు గనుల వేలం పాటను ఆపకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండలం నాయకులు ఎండి లాల్ మమ్మద్, గ్రామ కార్యదర్శి ఆంజనేయులు, నాయకులు మధు, మాసయ్య, సలేశ్వరం, యాదగిరి, రాజు,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ డివిజన్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యాలయంలో సమావేశం.

**- అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికల్లో వాహనాలపై తరలించే మద్యాన్ని పట్టుకొన స్వాధీనం.**
**- దొరికిన మద్యాన్ని ఎక్సైజ్ కార్యాలయం వద్ద కమిషనర్ ముందు ధ్వంసం చేశారు.**
**- మధ్య విలువ సుమారు నాలుగు లక్షల రూపాయలు ఉంటుందని అంచన.**





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: మెదక్ జిల్లా రామాయంపేట పట్టణంలో ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో మెదక్ ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో తనిఖీ చేసి, గత అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికల్లో దొరికిన మద్యం ను మెదక్ అసిస్టెంట్ కమిషనర్ సమక్షంలో రామాయంపేట ఎక్సైజ్ కార్యాలయంలో సుమారుగా మూడు లక్షల విలువైన మద్యం సీసాలను ఎక్సైజ్ సిబ్బంది ధ్వంసం చేశారు. ఎక్సైజ్ శాఖలో జులై 1 నుండి రాష్ట్రంలో నూతన చట్టాలను, అమల్లోకి తీసుకురావడం జరుగుతుందని అందుకోసం శనివారం రామాయంపేట ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయంలో ఆయన నూతన చట్టాలపై ఎక్సైజ్ సిబ్బందికి అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో రామాయంపేట ఎక్సైజ్ సీఐ రాణి, ఎక్సైజ్ ఎస్ఐ. విజయ్ సిద్ధార్థ ఎక్సైజ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పరమర్శలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



తెలంగాణ కెరటం జూన్ 29 దర్మపురి నియ్జెకవర్గ ప్రథినిది: జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం పైడిపల్లి గ్రామ తాజ మాజీ సర్పంచ్ గంగుల నగేష్ తండ్రి సత్తయ్య ఇటీవల మృతి చెందగా నగేష్ ను ఆయన కుటుంబ సభ్యులను పరమర్శించి తన ప్రగాడ సానుబూతి తెలిపినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ అనంతరం ఎండపల్లి మండలం గొడిశెలపేట్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టి సీనియర్ కార్యకర్త దొంత రాజయ్య కోడలు అనరోగ్యంతో శుక్రవారం మృతి చెందగా రాజయ్యను ఆయన కుటుంబ సభ్యులను పరమర్శించి తన ప్రగాడ సానుభూతి తెలిపినా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఈ పరమర్శలో బిఆర్ఎస్ పార్టి రాష్ట్ర నాయకులు గంగుల అశోక్ మెతుకు స్వామి చల్లూరి రాంచందర్ గౌడ్ జూపక కుమార్ కొప్పుల సురేష్ మూగళ సత్యం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు

# కలెక్టర్ రాహుల్ రాజ్ ని కలిసిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెదక్ శాఖ ప్రతినిధులు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: జులై 3 వ తేదీన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్ అజయ్ మిశ్రా మాజీ ఐ.ఏ.ఎస్ మెదక్ జిల్లా మేనేజ్మెంట్ సభ్యులను కలిసి శాఖ సేవా కార్యక్రమాలను, నిర్వహణను నూతన కలెక్టరేట్ కాంప్లెక్స్ లో మెదక్ శాఖకు కేటాయించిన రూమ్ విషయంలో రాహుల్ రాజు గారిని కలిసి కార్యక్రమాల నిర్వహణకు సహకరించవలసిందిగా కోరుతూ సమావేశం నిర్వహించడానికి సమావేశ మందిరాన్ని కేటాయించవలసిందిగా కోరడం జరిగింది మరియు మెదక్ శాఖ చేస్తున్న కార్యక్రమాలను వివరించి భవిష్యత్తులో రక్త నిధి కేంద్రమును అలాగే వృద్ధులకు సేవాశ్రమాన్ని నిర్వహించడానికి రెండు ఎకరాల స్థలాన్ని కేటాయించడానికి కలెక్టర్ గారితో వివరించడానికి రానున్నారు. ఈ సందర్భంగా మెదక్ శాఖ ప్రతినిధులు కలెక్టర్ గారిని కలిసి వివరించడం జరిగింది. మర్యాదపూర్వకంగా ఈ సమావేశానికి రావలసిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మెదక్ శాఖ అధ్యక్షులు లైన్ డాక్టర్ ఏలేటి రాజశేఖర్ రెడ్డి, రాష్ట్ర శాఖ బాధ్యులు సింగం శ్రీనివాసరావు వైస్ చైర్మన్ పోడేంద్ల లక్ష్మణ్ యాదవ్, కోశాధికారి డి జి శ్రీనివాస్ శర్మ, మేనేజ్మెంట్ కమిటీ సభ్యులు దేమే యాదగిరి కలిసి ఆహ్వానించడం జరిగింది.

# దోమ మండలం బికళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 29: దోమ ఎంపీడీవో ఆఫీస్ లో సోమవారం మధ్యాహ్నం ఒంటిగంటకు పరిగి శాసనసభ్యులు శ్రీ డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా మండల పరిధిలోని వివిధ గ్రామాలకు సంబంధించి 138 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి ,షాది ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమం మండల ప్రజా పరిషత్ ఆవరణలో చేయబడును కావున ప్రభుత్వ అధికారులు లబ్ధిదారులకు సకాలంలో సమాచారం ఇచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాము పాత్రికేయులకు ప్రత్యేక ఆహ్వానం మండల పరిధిలోని వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ హాజరు కావాలని కోరుతున్నాము ఇట్లు పట్లోళ్ల అనసూయ అధ్యక్షులు మండల ప్రజాపరిషత్ దోమ

# షాద్ నగర్ ఘటనపై తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేసిన ఎంపీ డీకే అరుణ



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా షాద్నగర్ ప్రతినిధి 29: షాద్ నగర్ లోని గ్లాస్ పరిశ్రమలో పేలుడు జరిగి ఆరుగురు కార్మికులు మృతి చెందటం పట్ల మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ తీవ్ర దిగ్బ్రాంతి వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాష్ట్రంలోని పరిశ్రమలలో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నా, భద్రతా చర్యలు చేపట్టడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని డీకే అరుణ అన్నారు. మరణించిన కుటుంబాలను వెంటనే ఆదుకోవాలని, గాయపడిన వారికి తక్షణమే మెరుగైన వైద్య సేవలు అందించాలని డీకే అరుణ ప్రభుత్వాన్ని కోరారు శంషాబాద్ డిసిపితో మాట్లాడి ఘటన వివరాలు తెలుసుకున్న ఎంపీ డీకే అరుణ డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ ఇన్స్ ఫెక్షన్ సరిగా లేకపోవడం వల్ల తరచు ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా డైరెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ మరియు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి...

# కాంగ్రెస్ డైనమిక్ లీడర్ కుమారుని బర్తే రిసెప్షన్ లో కాంగ్రెస్ నాయకులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా పరిగి ప్రతినిధి 29: దోమ మండల గుండాల గ్రామంలో కాంగ్రెస్ సోషల్ మీడియా వైస్ ప్రెసిడెంట్ తుప్పల రామ కొడుకు సాత్విక్,బర్తడే సెలెబ్రేషన్స్ లొ పాల్గొన్న కాంగ్రెస్ యంగ్ పి . రాములు కె. పండు కె.శను,కె.చిట్టు,తదిరీలు పాల్గొనడం జరిగింది జరిగింది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల.

# ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: ముత్యాల లక్ష్మీనరసింహారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముత్యాల నరసింహారెడ్డి తన 50 జన్మదినాన్ని పురస్కరించుకొని అక్కాపూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. అవసరమైన వారికి కంటి అద్దాలు ఆపరేషన్ చేయించడం జరుగుతుంది. తన పుట్టినరోజు సందర్భంగా పేద ప్రజలతో గడపడం సంతోషంగా ఉందని తెలియజేశారు అలాగే మునుముందు ఇంకా నా యొక్క సేవా కార్యక్రమాలు విస్తరించి ప్రజల మనలను పొందుతానని తెలిపినారు ఈ సందర్భంగా మాచారెడ్డి మండలంలో అక్కాపూర్ కొత్తపల్లి మాచారెడ్డి లక్ష్మిరావులపల్లి గ్రామాలలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. అలాగే అనాథ పిల్లలకు భోజనం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నరసింహారెడ్డికి వివిధ గ్రామాల ప్రజలు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసినారు.

# ఆశ్రమ పాఠశాలను సందర్శించిన డిటిడిఓ కమలాకర్ రెడ్డి.

**- పాఠశాలలో వసతుల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్న డి టి డి ఓ.**





తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 29): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట పట్టణంలోని సాయి నగర్ కాలనీలో గల ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలను శనివారం డిటిడిఓ కమలాకర్ రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల స్నానపు గదులను, పాఠశాలలో నీటి వసతిని, వంటగది, స్టోర్ రూమ్ లను పరిశీలించారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా డిటిడిఓ మాట్లాడుతూ విద్యార్థుల పట్ల శ్రద్ధతో ఉండాలని ప్రధానోపాధ్యాయుడికి ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు కావలసిన పుస్తకాలు నోటుబుక్కులను త్వరలో అందేలా చూస్తామన్నారు విద్యార్థుల ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండాలని పాఠశాలలోని ఏఎన్ఎం కి సూచించారు. వర్షాకాలం లో డయేరియా, మలేరియా, వంటి వ్యాధులు ప్రభలే ప్రమాదం ఉందని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని డైనింగ్ హాల్ లో, వసతి గృహంలో ఈగలు, దోమలు, లేకుండా జాగ్రత్త వహించాలని ప్రధానోపాధ్యాయుడు మల్లేష్ కు సూచించారు.

# గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమి పూజ చేసిన ఎమ్మెల్యే.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 29): నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట నియోజకవర్గం బల్మూరు మండలం అంబగిరి గ్రామంలో శనివారం నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ భూమి పూజ చేశారు. అనంతరం గ్రామంలో పలు వార్డుల్లో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ గ్రామంలోని ప్రజలతో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను, ప్రజా సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు అందరికీ అందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పిటిసి అరుణ నరసింహారావు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు గ్రామ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# జూలై 7 న జరిగే మాదిగ దండోరా రజతోత్సవాలు.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: చలో రవీంద్ర భారతి జులై 7 జరిగే మాదిగ దండోర రజతోత్సవాలు మాదిగ, మాదిగ ఉప కులాలు, మాదిగ మేధావులు, మాదిగ యువత మాదిగ, మహిళలు మాదిగ కళాకారులు జులై 7 న జరిగేటటువంటి మాదిగ కళాకారులు, ప్రతి పల్లె నుండి మాదిగ దండోరా ఉత్సవాలను ప్రతి ఇంటికో మాదిగ హైదరాబాదులో జరిగే రజతోత్సవాలకు తరలివచ్చి విజయవంతం చేయాలని కోరుతున్నాం. శనివారం రామయంపేట్ లో మాదిగ దండోర లో మాదిగ దండోరా కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు బుర్ర ప్రభాకర్, రాష్ట్ర కార్యదర్శి ఎర్ర లింగం, రాష్ట్ర కార్యదర్శి ఎర్రోళ్ల సంజీవయ్య జిల్లా అధ్యక్షుడు పిల్లుట్ల రాములు, జిల్లా ఉపాధ్యక్షుడు రూపుల నర్సింలు, మండల అధ్యక్షుడు ప్రభాకర్ ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ,పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్ డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా : గోపాల్పేట మండలంలో ఉపాధ్యాయుడు పరమేష్ చారి పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లెల చిన్నారెడ్డి .గోపాల్పేట మండలం ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న పరమేష్ చారి ఉపాధ్యాయుడు పదవి విరమణ కార్యక్రమం సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి . వారి సేవలను గుర్తు చేసుకొని వారికి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లోక్ నాథ్ రెడ్డి,ఉపాధ్యాయ సిబ్బంది,ప్రవీణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పోలవరం పాపం వారిదే



పోలవరం విధ్వంసానికి కారణం బీజేపీ, వైసీపీ, టీడీపీ అని కాంగ్రెస్ పార్టీ ఏపీ చీఫ్ షర్మిల ఆరోపించారు. రాజకీయ పట్టింపులతో జీవనాడిని నాశనం చేశారని మండిపడ్డారు. టీడీపీకి కేంద్రాన్ని శాసించే అధికారం వచ్చింది కాబట్టి ఇప్పుడైనా ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు డి.. శ్రీనువాస్ మరణించడం పార్టీకి తీరని లోటు



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: మాజీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షులు, మాజీ మంత్రి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.శ్రీనివాస్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు. అని డి.శ్రీనివాస్ మృతికి నివాళులర్పించడం జరిగింది. నపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ఆధ్వర్యంలో మాజీ పీసీసీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు డి శ్రీనివాస్ మృతికి కాంగ్రెస్ పార్టీ నాయకులు సంతాపం తెలియజేయడం జరిగింది.

వనపర్తి జిల్లా పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ వైయస్ శేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉండి డి శ్రీనివాస్ పిసిసి అధ్యక్షులుగా కొనసాగడం జరిగింది. డి శ్రీనివాన్ సాధారణ కార్యకర్తలను సామాన్య ఆత్మీయంగా పలకరించేవారు. కాంగ్రెస్ పార్టీ బడుగు బలహీన వర్గాలకు మంత్రి పదవులలో, ఇతర ముఖ్యపదవులలో అవకాశాలు ఇచ్చి ప్రోత్సహిస్తుంది అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నందిమల్ల యాదయ్య, కిరణ్ కుమార్, కమ్మర్ మియా,చెన్న రాములు, కోళ్ల వెంకటేష్,రాగి వేణు, చీర్ల జనార్దన్, నారాయణ,కౌన్సిలర్ పద్మవరశురాం,దివాకర్,మెంటపల్లి రాములు,అబ్దుల్లా, దాసరాజుల భాస్కర్,జానకి రాముడు,జానంపేట నాగరాజు,వెంకటేశ్వర్ రెడ్డి, నందిమల్ల రాములు,గడ్డం వినోద్,నరసింహ,అసిఫ్, రాము, రాంబాబు, రవి,ఆనంద్ సాగర్, రాంజీ, విజయ్,శివ,ఇర్ఫాన్, కుమార్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యాపరంగా జిల్లాను ఉన్నత స్థాయికి తీసుకువెళ్దాం

**- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.**








తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిది: నారాయణపేట జిల్లాను విద్యాపరంగా ఉన్నత స్థాయికి తీసుకు వెళ్దామని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గత కలెక్టర్ కోయ శ్రీ హర్ష పదో తరగతి పరీక్షా ఫలితాలలో జిల్లాను రాష్ట్ర స్థాయిలో 15 వ స్థానానికి తీసుకువచ్చారని, ఉమ్మడి జిల్లాలోనే నారాయణ పేట ను ప్రథమ స్థానంలో నిలిపారని చెప్పారు. ఈ సారి కూడా అదే ఒరవడిని కొనసాగిస్తూ రాష్ట్ర స్థాయిలో జిల్లా ర్యాంకును మరింత మెరుగు పరిచేందుకు కలిసి కట్టుగా కృషి చేయాలని ఆమె సూచించారు. గ్రామీణ భాగస్వామ్య సంస్థ ( వి. ఐ.పి) ఆధ్వర్యంలో బాలికల విద్యను ప్రోత్సహించే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలలో తెలుగు మాధ్యమంలో పదో తరగతి పరీక్షల్లో మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచిన బాలికలకు ప్రోత్సాహక బహుమతుల ప్రధాన కార్యక్రమాన్ని జిల్లా కేంద్రం సమీపంలోని వృత్తి నైపుణ శిక్షణ కేంద్రంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. గత 40 సంవత్సరాలుగా వి ఐ పి సంస్థ మహబూబ్ నగర్ జిల్లాలో విద్యార్థులను ప్రోత్సహించడం గర్వ కారణమన్నారు. పదో తరగతి పరీక్షల్లో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అవార్డుతో పాటు నగదు, మెరిట్ ధ్రువ పత్రాలు అందజేయడం సంతోషంగా ఉందన్నారు. మన జిల్లాలో కలెక్టర్ హర్ష, డిఇఓ అబ్దుల్ ఘని, విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయుల కృషి ఫలితంగా పదో తరగతి పరీక్షా ఫలితాల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారని తెలిపారు. విద్యార్థులు 10 జీపీఏ లక్ష్యంగా పెట్టుకుంటే 9.8 సాధించారని, ఈ సారి ఖచ్చితంగా 10 జీపీఏ సాధించడానికి విద్యార్థులకు గత సంవత్సరం పెట్టినట్లు స్లిప్ టెస్టులు, నెలవారీ పరీక్షలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను మెరుగు పరుస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. ఈ సారి జిల్లా స్థాయి కాకుండా రాష్ట్ర స్థాయి ర్యాంకు సాధించాలని ఆమె విద్యార్థులకు సూచించారు. 9.8 జీపీఏ సాధించిన జిల్లాలోని అన్ని మండలాలకు చెందిన విద్యార్థులను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి శుభాకంక్షలు తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఆయా పాఠశాలల హెచ్. ఎం లు, అధ్యాపకులకు ఈ సందర్భంగా ఆమె ధన్యవాదాలు తెలిపారు. జిల్లాలోని మండలాల వారీగా పదో తరగతిలో 9.5 నుంచి 9.8 జీపీఏ సాధించిన విద్యార్థులకు ఆ సంస్థ తరపున కలెక్టర్ ప్రశంసాపత్రంతో పాటు రూ.5 నగదు, 20 వేల బ్యాంక్ డిపాజిట్ లు, జ్ఞాపికల ను అందజేశారు. అలాగే విద్యార్థుల తల్లిదండ్రులకు పసుపు, కుంకుమ తో కూడిన నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. విద్యార్థులు, వారి తల్లి దండ్రులకు మరోసారి కలెక్టర్ శుభాభినందనలు తెలిపారు. డీఈవో అబ్దుల్ ఘని మాట్లాడుతూ.. సమిష్టి కృషితో పది ఫలితాల్లో మంచి ప్రతిభ కనబర్చామని, 9.8 జీపీ ఏ సాధించిన విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. కాగా తాము 10 జీపిఏ సాధించేందుకు చాలా ప్రయత్నించామని, సాధించ లేక పోయామని కానీ ఇంటర్ లో ఉత్తమ ర్యాంకు సాధించి జిల్లాకు పేరు తీసుకువస్తామని చెప్పారు. పదో తరగతి పరీక్షల్లో తాము ఇంతటి జీపీఏ సాధించేలా తమ ప్రతిభ పెంచేలా చేసిన గత కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారి, తమ తమ పాఠశాలల అధ్యాపక బృందానికి విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

పలువురు హెచ్ ఎం లు కూడా తమ అభిప్రాయాలను పంచుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ భాగస్వామ్య సంస్థ ( వి. ఐ.పి) ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ నాగేందర్ స్వామి, ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ టీకేఎస్ శర్మ, జి సీ డీ ఓ పద్మ నలిని, డీపీఆర్ఓ ఎం. ఏ. రషీద్, ఆయా పాఠశాలల హెచ్ ఎం లు, కస్తూర్బా పాఠశాలల ఎస్.ఓ లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై వెళ్ళిన పిట్లం బోయవాడ ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయులు

**- ఘనంగా సన్మానించిన విద్యార్థులు ఉపాధ్యాయులు**



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూన్ 29: పిట్లం మండల కేంద్రంలోని బోయవాడ లో గల ఎంపీపీ ఎస్ పాఠశాలలో గత 11 సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న నారాయణ మండలంలోని తిమ్మా నగర్ గ్రామంలో గల పాఠశాలకు స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్ విభాగంలో ప్రమోషన్ పొందిన తరుణంలో వారికి పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు అందరు కలిసి నారాయణకు శాలువతో మొమెంటులతో పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయురాలు డి శరణ్య మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా ప్రధానోపాధ్యాయులుగా వ్యవహరించిన నారాయణ పాఠశాలకు చేసిన సేవలు మరువలేనివి అని ఆమె అన్నారు. పాఠశాలలో మొదట్లో 62 మంది విద్యార్థులు ఉండగా ఇప్పుడు 108 మంది విద్యార్థుల తో మండలంలోనే ఉత్తమ పాఠశాలగా తీర్చిదిద్దారని అని ఆమె అన్నారు. ఎంఈఓ దేవి సింగ్ మాట్లాడుతూ అనేకమంది విద్యార్థులకు గురుకుల పాఠశాలకు మోడల్ పాఠశాలకు ఎంపిక చేయడంలో నారాయణ ఎంతో కృషి చేశారని ఆయన అన్నారు. విశిష్ట అతిథిగా విచ్చేసిన ఎఫ్ ఎల్ ఎన్ మండల నోడల్ అధికారి రమణారావు మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసిన ఉపాధ్యాయులు అరుదుగా ఉంటారని అని అన్నారు. చివరిగా నారాయణ మాట్లాడుతూ తనకు ఘనంగా సన్మానించిన విద్యార్థిలకు ఉపాధ్యాయ బృందానికి తల్లిదండ్రులకు గ్రామస్తులకు హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్ ,నవనీత విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అచ్చంపేట మున్సిపాలిటీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలంటూ మున్సిపల్ మేనేజరు వనిత కు సిఐటియు వినతి.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 29): తెలంగాణ మున్సిపల్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్, సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలంటూ కోరుతూ శనివారం మున్సిపల్ మేనేజర్ వనితకు వినతి సమర్పించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ మల్లేష్ మాట్లాడుతూ 2022వ సంవత్సరంలో పెంచిన ఏరియాస్ 7000 రూపాయలు ఒక్కొక్కరికి ఇవ్వాలని, చాలాసార్లు గతంలో ఉన్న మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రాలు వివిధ ఆందోళన రూపాలలో ఇచ్చిన నేటికీ పరిష్కారం కాలేదని,అదేవిధంగా 2024 సంవత్సరము ఏప్రిల్ నెల జీతము మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం వలన ఒక్కొక్కరికి 3500 నుండి 4000 రూపాయల వరకు జీతాలు రావాల్సి ఉన్న పరిష్కారం చేయలేదని, ఈ విషయమై ఎమ్మెల్యే దృష్టికి తీసుకుపోయి ఎమ్మెల్యే కమిషనర్ తోనే మాట్లాడిన కార్మికుల డబ్బులు అకౌంట్లో జమ చేయలేదని, కమిషనర్ ని అడిగితే మేము చెయ్యము అని చెప్తున్నారుని అంటున్నా రు అని అన్నారు. వెంటనే ఆ డబ్బులు రికవరీ చేయాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా మున్సిపాలిటీలో గత 15 సంవత్సరాల నుండి పనిచేసిన నడింపల్లి వెంకటయ్యను కొంతమంది వర్కర్స్ ను అక్రమంగా తొలగించడం జరిగిందని, వెంటనే వారిని తీసుకోవాలని డిమాండ్ చేశారు.గత 30 సంవత్సరాల నుండి మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగించడం అన్యాయమని వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని కోరామని అన్నారు. పని చేసే సందర్భంగా కార్మికులకు సేఫ్టీ పరికరాలు లేకుండా సబ్బులు నూనెలు బూట్లు రెండు జతల ఇవ్వాలని, నిబంధనలు ఉన్న అమలు చేయడం లేదన్నారు. పూర్తిగా పనిచేసిన కార్మికులకు డబ్బులు కూడా కట్ చేసి అకౌంట్లో జమ చేస్తున్నారని, ఇది అన్యాయమని సిఐటియుగా హెచ్చరించడం జరిగిందన్నారు ఈ సమస్యలను పరిష్కారం చేయకుంటే కార్మికులందరూ విధులు బహిష్కరించి సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు లక్ష్మణ్, వెంకటయ్య, భాస్కర్, పాండు, మహిళలు కృష్ణమ్మ, శాంతమ్మ ,జ్యోతి, ఎల్లమ్మ, మహిళా కార్మికులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం,శంకుస్థాపన లు.






తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: మెదక్ జిల్లా చిన్న శంకరంపేట మండలం సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంతరావు మాట్లాడుతూ మండలంలోని పలు అభివృద్ధి పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కళ్యాణ లక్ష్మి ,షాదీ ముబారక్ చెక్కులను పేదింటి ఆడపడుచులకు అందజేశారు. కళ్యాణ లక్ష్మి పథకం ఆడపడుచులకు ఓ వరం అన్నారు. మండలంలోని ఎంపీపీ కార్యాలయంలో చెక్కులు అందజేశారు. గ్రీన్ బండల్ హనుమాన్ దేవాలయం నిర్మాణం కోసం ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం లో ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మెదక్ పట్టణం కోలిగడ్డకు చెందిన కౌన్సిలర్ ప్రవీణ్ నేతృత్వంలో యువకులు ఎమ్మెల్యే రోహిత్ రావుకు ఆహ్వాన పత్రం అందజేశారు.

చిన్న శంకరంపేట మండల కేంద్రంలోని నూతనంగా నిర్మించిన ప్రాథమిక సహకార సంఘం ప్రారంభించడం తర్వాత చైర్మన్ అంజిరెడ్డిని ఎమ్మెల్యే ఆశీర్వదించారు. ప్రతి రైతుకు సబ్సిడీ కింద విత్తనాలు అందిస్తామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఇంటికి వెళ్లే దారి లేక నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది.


**- అధికారుల చుట్టూ తిరిగిన దారి చూపలేకపోతున్నారు.**

**- బాధితుల ఆవేదన.**



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: ఇంటికి వెళ్లే దారి లేక నిరుపేద కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటుంది, అధికారుల చుట్టూ తిరిగిన దారి ఇవ్వకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఏరుకుంటున్నామని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. మెదక్ జిల్లా రామాయంపేట మండలం శివాయిపల్లి గ్రామానికి చెందిన సత్యమ్మ కుటుంబ సభ్యులు గత 30 సంవత్సరాలు క్రితం ఇంటి నిర్మాణం చేపట్టుకున్నారు.అయితే గ్రామపంచాయతీ కార్యాలయం నూతన భవన నిర్మాణం పక్క నుండి వారికి రహదారి ఉండేది. అయితే గ్రామానికి చెందిన గొల్ల మల్లయ్య, గొల్ల ఎల్లయ్య అనే ఇద్దరు వ్యక్తులు తమ ఇంటికి వెళ్లే రహదారిని మూసివేసి గోడ నిర్మించారు. దీంతో ఇంటి కి వెళ్లే దారి లేక ఇంటి చుట్టూ తిరిగి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది.ఈ విషయమై జిల్లా కలెక్టర్ తో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేస్తుంది. గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న రహదారిని తిరిగి ఏర్పాటు చేయాలని నిర్మించిన గోడను తొలగించాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సాయిచందు వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: మలిదశ ఉద్యమ నాయకుడు గాయకుడు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ సాయి చంద్ ప్రథమ వర్ధంతి సందర్భంగా జరిగిన సంస్మరణ సభలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి , మాజీ రాజ్యసభ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డి పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాలమూరు కరువు,ప్రజల దీనస్థితి గూర్చి పూర్తి అవగాహన కలిగిన సాయి చంద్ తమ ప్రాంత ప్రజల కష్టాలు పోవాలని తన ఆట పాటలతో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు క్రియాశీలక పాత్ర పోషించిన తీరు మరువలేనిదని అన్నారు.చట్ట సభలలో అడుగుపెట్టాలి అన్న తన కోరిక తీరకముందే మనని విడిచివేళ్ళడం బాధ కలిగించిందని మనప్రాంత వాసిగా సాయిచంద్ కి అండగా ఉంటాం అని అన్నారు.

రావుల చంద్రశేఖరరెడ్డి ఆయన చిత్రపట్టానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు.

# పిట్లం తై బజార్ 8 లక్షల 89 వేల రూపాయలు



తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూన్ 29: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తైబజార్ వేలం పాటను ఎంపీడీవో కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి తెలిపారు. దైబజార్ వేలంపాటలో పలువురు పాల్గొనగా అట్ కారి రాజేష్ అనే వ్యక్తి 8 లక్షల 89 వేల రూపాయలకు పాట పాడినట్లు ఎంపీడీవో కమలాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేలం పాట నివేదికను డి ఎల్ పి ఓ అధికారికి పంపనున్నట్లు ఆయన పేర్కొన్నారు. డి ఎల్ పి ఓ నివేదిక రాగానే తైబజార్ పాటదారులకు నివేదికను తెలియపరుస్తామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్ మృతి పట్ల సంతాపం తెలిపిన టిపిసిసి లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి




తెలంగాణ కెరటం, జగిత్యాల ప్రతినిధి, జూన్,29 : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి ధర్మపురి శ్రీనివాస్ మృతి పట్ల టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి, లీగల్ సెల్ రాష్ట్ర కన్వీనర్ శేర్ నర్సారెడ్డి ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియ సమయంలో డిఎస్ కీలక పాత్ర పోషించారనీ, బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎంతో కృషి చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పిసిసి అధ్యక్షుడిగా రెండు పర్యాయాలు కాంగ్రెస్ పార్టీకి డిఎస్ అందించిన సేవలు చిరస్మరణీయమనీ కొనియాడారు. సుధీర్ఘకాలం తన రాజకీయ జీవితంలో ప్రజా సేవకు అంకితమయ్యారని, ఆయన లేని లోటు తీర్చలేనిదన్నారు. డిఎస్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.

## ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తాం: ఖేడ్ డి ఎం



తెలంగాణ కెరటం: నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 29: సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ డైలీ వర్ డిపో మేనేజర్ కార్యక్రమం డిపో మేనేజర్ స్పందించి ప్రయాణికుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. నగధర్ రాములు పటేల్ చిస్తి మాట్లాడుతూ వట్టిపల్లి సదాశివపేట వికారాబాద్. అనంతగిరి. క్షయ వ్యాధి హాస్పిటల్ బూరుగుపల్లి. నయాబ్ సర్కార్ దర్గా షరీఫ్ వరకు కావాలని అడిగినారు. హనుమంత్ రెడ్డి. మరియు భూమి రెడ్డి మాజీ సర్పంచ్. కడపల్ మాట్లాడుతూ కడపల్ పిట్లం బస్సు కావాలని అడిగినారు. న్యాల్కల్ నుండి సిద్దన్న హెూతి మాట్లాడుతూ. న్యాల్కల్ దప్పురు బీదర్ కావాలని అడిగినారు. నారాయణఖేడ్ నుండి జరాసంగం వయా న్యాల్కల్ . బీదర్ కావాలని నవీన్ కుమార్ కోరారు. దాము. రాజేశ్వరి. విటల్. నాగరాజు. కంకోల్ హైదరాబాద్ బస్సు స్కూల్ పిల్లల గురించి తప్పకుండా క్యాన్సిల్ కాకుండా తిరగాలని కోరారు. తాడ్కాల్ నుంచి జ్ఞానేశ్వర్ మాట్లాడుతూ రాసోల్ గాంధీనగర్ బస్సు కావాలని అడిగినారు. నాగ్దర్ రాములు పటేల్ చస్తి మాట్లాడుతూ కల్లేరు నిజాంసాగర్. పునర్ ప్రారంభించాలని చిష్టి గారు కోరారు. మహేష్ మాట్లాడుతూ నారాయణఖేడ్ సిర్గాపూర్ అంతర్గం పిట్లం కావాలని కోరినారు. నాగన్ పల్లి గాజుల పాడు కావాలని సుధాకర్ రెడ్డి కోరడం జరిగింది కంగ్టి మండలానికి వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది అసిస్టెంట్ మేనేజర్ నర్సింలు. పి ఆర్ ఓ పాండు . బస్సు పాస్ కౌంటర్ ఇంచార్జ్ సాయిలు పాల్గొన్నారు డిపో మేనేజర్ స్పందించి పై అధికారులతో చర్చించి సమస్యలను పరిష్కరిస్తామని తెలిపారు

## జూలై 1న 3 ట్రాక్టర్ల ఇసుక వేలం పాట



GOVERNMENT OF TELANGANA
OFFICE OF THE TAHSILDAR: PITLAM MANDAL

NOTICE

Lr.No.B/433/2024. Dt.29.06.2024.

Sub:- Illegal transportation of Sand- Pitlam Mandal - Pitlam Village of Pitlam Mandal. (3) Three tractors illegally transporting sand from Manjeera River sand seized by Police officials and Sub-inspector of Police, Pitlam Mandal, i.e. on dt.21.06.2024 open Auction fixed i.e on 01.07.2024 at 11.00 AM at Tahsildar office Pitlam - Notice Issued -Reg.

Ref:- 1. S.H.O.Pitlam Cr.No.105/2024 Dt.22.06.2024.
2. S.H.O.Pitlam Cr.No.107/2024 Dt.22.06.2024.
3. S.H.O.Pitlam Cr.No.106/2024 Dt.22.06.2024

& & & &

It is informed that (3) tractors sand seized by Police officials and Sub-inspector of Police, Pitlam Mandal, i.e. on dt.21.06.2024 at Brahmamgudi in Pitlam Village of Pitlam Mandal.

Therefore the Open Auction is fixed i.e. on dt.01.07.2024 at 11.00 AM at Tahsildar Office Pitlam. Those who are interested bidders attend and participate in the auction on the above said Date and time.

TAHSILDAR
PITLAM MANDAL

To,
The Gramapanchayath, Pitlam.
The Mandal Development Office, Pitlam Mandal.
The Tahsildar Office, Pitlam Notice Board.
Police station, Pitlam.

తెలంగాణ కెరటం పిట్లం ప్రతినిధి జూన్ 29: కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రం లోని మండల తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో జూలై 1న 3 ట్రాక్టర్ల ఇసుక వేలం పాట ను నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ వేణుగోపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. జూన్ 22న పిట్లం పోలీసులు అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్ల ఇసుకను పట్టుకున్నారని, పిట్లం పోలీసులు మూడు ట్రాక్టర్లను సీజ్ చేశారని ఆయన తెలిపారు. వేలం పాటలో పాల్గొని వారు ప్రభుత్వ నియమ నిబంధనలు పాటించాలని, వేలంపాట వాయిదా వేసే అధికారం మండల తాసిల్దార్ సిబ్బందికి ఉన్నదని ఆయన పేర్కొన్నారు..

## తిరుమలయ్య గుట్ట ఎక్స్ రోడ్లో 58 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట గురించి

### – వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఆధ్వర్యంలో



తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా కేంద్రానికి దగ్గరలో 200సం,, రాల చరిత్ర కలిగిన పురాతన శ్రీ తిరుమలనాథ స్వామి దేవాలయము అభివృద్ధి పరుచుట మరియు ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుచుట, మరియు పార్క్, కళ్యాణ మండపము ఏర్పాటు చేయుటకై తమరికి అభ్యర్ధన. తిరుమలయ్య %శ% రోడ్డులో శ్రీ ఆంజనేయస్వామి 58 అడుగల విగ్రహం పెట్టడం గురించి 5 గుంటల భూమి ఇవ్వడం కొరకు విజ్ఞప్తి వనపర్తి జిల్లా కేంద్రానికి దగ్గరగా 5 కి.మీ. దూరంలో 200 సం,, రాలు చరిత్ర పురాతన తిరుమలనాథ గుడి (తిరుమలయ్య గుడి) దిన దినాభివృద్ధి చెందుతు ప్రతి ఏటా భక్తుల సంఖ్య పెరుగుతున్నది, భక్తుల కోర్కెలను తీరుస్తున్న తిరుమలనాథుడి దేవాలయానికి భక్తుల సంధర్శన పెరుగుతూనే వున్నది. తిరుమలయ్య గుట్ట ప్రాంతంలో కూడా తిరుపతి తిరుమలలో 7 కొండలు వున్నట్లుగా ఇక్కడకూడా 7 కొండలు వున్నవి. మరియు తిరుమలలోని అడివిలో వున్నట్లుగానే ఇక్కడి తిరుమలయ్య గుట్టలలో కూడా అత్యంత అరుదైన, విలువైన వృక్షజాతి ఔషధ మొక్కలు గలవు. గతంలో ప్రభుత్వ ఆచార్యులు (ప్రొఫెసర్) తిరుమలయ్య గుట్టలలో అత్యంత విలువైన ఔషధ మొక్కలతోపాటు సంజీవని మొక్కను కూడా గుర్తించి ప్రపంచానికి తెలియజేశారు. ఇలా అత్యంత విలువైన మొక్కలతో కూడిన తిరుమలయ్య కొండలు గల అటవీ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరచి పెద్ద పార్కును ఏర్పాటు చేసినచో విలువైన మొక్కలను కాపాడినట్లవుతుంది. పార్క్ వల్ల భక్తులకు, ప్రకృతి ప్రేమికులకు వనపర్తి జిల్లా కేంద్ర ప్రజలకు ఆహ్లాదం కలుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి మాజీ కౌన్సిలర్ సుమిత్రమ్మ జిల్లా మహిళా అధ్యక్షురాలు అశ్విని రాధా కల్పన కవిత సుగురు లక్ష్మి కవిత బిజెపి వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయనసాగర్ పీఎం రాము విజయ సాగర్ అనిల్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు

## యువత భవిష్యత్తుతో ఆడుకుంటున్న బీజేపీ...



తెలంగాణ కెరటం చిగురుమామిడి మండల ప్రతినిధి జూన్ 29: యువత భవిష్యత్తులో బీజేపీ ఆడుకుంటుందని కాంగ్రెస్ నాయకులు బోయిని వంశీకృష్ణ విలేకరుల సమావేశంలో ఆరోపించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నీట్ పరీక్ష పేపర్ లీక్ వలన యువత ఆధర్యపడవద్దని వారికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ అండగా ఉంటారని తెలిపారు. నీట్ పరీక్షలో అన్యాయం జరిగిన వారి గొంతుకను పార్లమెంట్ వరకు తీసుకెళ్తానని రాహుల్ గాంధీ హామీ ఇచ్చిన సందర్భంగా పార్లమెంట్ సాక్షిగా రాహుల్ గాంధీ చర్చిస్తూ ఉండగా మైక్ కట్ చేయడం అప్రజాసామ్యమని వంశీకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనివలన ప్రధాని నరేంద్ర మోడీ భారతదేశాన్ని ఒక నియంత లాగా దేశాన్ని మార్చబోతున్నాం అనే సంకేతాలు ఇచ్చినట్లుగా ఉందన్నారు.

నీట్ అంశం దేశం మొత్తం ప్రధాన చర్చనీయాంశంగా ఉన్న సమయంలో ప్రధాని మౌనం పాటించడం ఏందని ప్రశ్నించారు. వారికి న్యాయం జరిగే వరకూ కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన పోరాడుతుందని తెలిపారు. అదేవిధంగా ప్రజాస్వామ్య రక్షణకై ఈ దేశానికి వెన్నుముక అయినటువంటి యువత కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుండి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## పెండింగ్ ధరణి దరఖాస్తులను తొరగా పరిష్కరించాలి

### – నవీన్ మిట్టల్ సి.సి.ఎల్.ఏ.







తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారాన్ని తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్లు ,అదనపు కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను రానున్న 10 రోజులలో పరిష్కరించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్,జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు. జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు. రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. నవీన్ మిట్టల్,చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జిల్లా కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో కొంత నెమ్మదించిన ప్రక్రియ ను వేగవంతం చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను 10 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ , రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు.

ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ 1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు .ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు తో పాల్గొన్నారు. వీడియోకాన్ఫెరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు మాట్లాడుతూ జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై మండలాల వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ , రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు.

ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఆర్డిఓ రమాదేవి,తూప్రాన్ ఆర్డిఓ జయ చంద్ర రెడ్డి,నర్సాపూర్ ఆర్డీఓ జగదీశ్వర్ రెడ్డి, తహసిల్దారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గణాంకాలకు ప్రాధాన్యత ఇవ్వాలి పిసి మహాలనా బీస్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ కోరారు.






తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: ఈ సందర్భంగా వారు సమీకృత జిల్లా కార్యాలయుల సముదాయంలో జరిగిన కార్యక్రమము లో మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు, అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు ఈ జయంతి కార్యక్రమంలో పాల్గొని పూలమాల గావించారు. ఈ జాతీయ గణాంక దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజు ప్రసంగిస్తూ గణాంకాలకు ప్రాధాన్యత ఇవ్వాలని . జి ఎస్ డి పి ని కూడా మండల, డివిజనల్ స్తాయులో అదే విధంగా జిల్లా స్థాయిలో కూడా చేయాలని. ఈ సందర్భంగా మండల ప్లానింగ్ అధికారులను ఉద్దేశించి చెప్పారు. తర్వాత ముఖ్య ప్రణాళిక అధికారి కార్యాలయంలో జరిగిన రివ్యూ మీటింగ్ లో ముఖ్య ప్రణాళిక అధికారి బి. మాన్య నాయక్ ప్రసంగిస్తూ మండల ప్లానింగ్ అధికారులు, డివిజనల్ లెవెల్ స్టాటిస్టికల్ ఆపీసర్ ఒక క్రమ పద్ధతిలో పనిచేసి గణాంకాలకు ప్రాధాన్యత ఇచ్చే విధంగా పనిచేయాలని నివేదికలు నిర్దేశిత గడువు లోపల సమర్పించే విధంగా చూడాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా గణాంక అధికారి మాకం బద్రీనాథ్, ఉపగణాంకాధికారి సి హెచ్ సురేష్ సహాయ గణాంకాధికారి జి. సురేష్ మండల ప్లానింగ్ అధికారులు పాల్గొన్నారు.

## నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు వెంటనే నంబర్ ప్లేట్స్ వేసుకోవాలి.మక్తల్ ఎస్ఐ భాగ్యలక్ష్మి రెడ్డి.



తెలంగాణ కెరటం నారాయణపేట ప్రతినిధి: మక్తల్ టౌన్ లో భాగ్యలక్ష్మి రెడ్డి ఆధ్వర్యంలో మక్తల్ పోలీసులు నెంబర్ ప్లేట్లు లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి నెంబర్ ప్లేట్ లేని 10 వాహనాలకు నెంబర్ ప్లేట్లు వేయించారు. ఈ సందర్భంగా ఎస్ఐ భాగ్య లక్ష్మి రెడ్డి మాట్లాడుతూ... నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు వెంటనే నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని తెలిపారు. చాలా మంది వాహనదారులు నెంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలను నడుపుతున్నారని అలాంటి వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి వాహనా వాహనదారుడు తప్పకుండా నెంబర్ ప్లేట్లు వేయించుకోవాలని, లేనియెడల వాహనాలు దొంగతనాల గురి అయ్యే అవకాశం ఉందని అన్నారు..

వాహనదారులు తప్పకుండా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని కొన్ని సూచనలు చేశారు. అవి. డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడపరాదు. వాహనాలు నడిపేవారు విధిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించవలెను. మద్యం సేవించి వాహనం నడపరాదు. వాహనదారులు రోడ్డుపై వాహనాలను పార్కు చేయరాదు. టూ వీలర్స్ పై ఇద్దరకు మించి ప్రయాణించరాదు. ఆటోలలో ఎక్కువ మంది పిల్లలను మరియు కూలీలను ఎక్కించుకోరాదు. ఆటోలో సీట్ పర్మిట్ ఉన్నంతవరకే ప్యాసింజర్ ఎక్కించుకోవాలి. డ్రైవింగ్ చేస్తూ సెల్ఫోన్ మాట్లాడరాదు. రేస్ డ్రైవింగ్ చేయరాదు. పరిమిత వేగంలో వాహనాలు నడపాలి. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి పోలీస్ వారికి సహకరించాలని ఎస్ఐ కోరారు.

## సామాన్య ప్రజల గొంతుక రాహుల్ గాంధీ

### – మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు నాగరాజ్ గౌడ్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: లోక్ సభలో విపక్షనేతగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఎన్నికవ్వడం పట్ల మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షులు అంకన్నగారి నాగరాజ్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజల ప్రయోజనాలు, అణగారిన వర్గాల హక్కుల్ని కాపాడేందుకు లోక్ సభ లో ప్రజా గళాన్ని వినిపించే అవకాశం విపక్ష నేతకు ఎక్కువగా ఉంటుందన్నారు తెలంగాణలో భారత్ జోడో యాత్ర సందర్భంగా రాహుల్ గాంధీ అనేక వర్గాలను కలిశారని వారి సమస్యలపై తనదైన శైలిలో లోక్ సభ లో గళమెత్తాల్సిన అవసరం ఎంతైనా ఉందని అది రాహుల్ గాంధీ వల్లే సాధ్యమని ఆయన కొనియాడారు భారత రాజ్యాంగ పరిరక్షణకు చొరవ చూపుతున్న యువ నాయకుడు రాహుల్ గాంధీని విపక్ష నేతగా ఎన్నుకున్న ఇండియా కూటమికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆస్పత్రిలో పరిశీలించిన మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: కామారెడ్డి పట్టణంలోని పైకప్పు కూలిపోయే పరిస్థితి ఉండగా గతేడాడి వానాల కారణంగా నీరు కారుతూ పిఓపి తొలగింది ఐసీయూ విభాగంలోని సమస్య ఎదురైంది కావున కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ దృష్టికి రాగా వెంటనే స్పందించి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని మరియు అధికారులకు చెప్పడం జరిగింది మరి చుట్టుపక్కల పరిశుభ్రత ఉంచుకోవాలని వచ్చే పేషెంట్స్ కి ఇబ్బంది కలగకుండా చూడాలని సూపరిండెంట్ కి తెలియజేశారు, ఈ కార్యక్రమంలోని, వైస్ చైర్ పర్సన్ ఊర్దొండ వనిత రవి, కామారెడ్డి పట్టణ కౌన్సిలర్లు, గేరిగంటి లక్ష్మీనారాయణ, సయ్యద్ అన్వర్ అహ్మద్,రవీందర్ గౌడ్, సుతారి రవి, మహేష్, సుగుణ, చాట్ల వంశీ, ఇమ్రాన్ మొయినుద్దీన్,పాల్గొన్నారు.

## వైవీయూ వీసీ, రిజిస్ట్రార్ రాజీనామాకు ఆమోదం




యోగి వేమన వర్సిటీ ఉప కులపతి చింతా సుధాకర్, రిజిస్ట్రార్ వెంకటసుబ్బయ్య రాజీనామా చేశారు. వారి రాజీనామాలను ఉన్నత విద్యామండలి ఆమోదించింది. వీరిద్దరూ వైసీపీతో అంటకాగినట్లు ఆరోపణలున్నాయి. ఇన్ఛార్జి రిజిస్ట్రార్గా వైవీయూ ప్రిన్సిపల్ రఘునాథ్రెడ్డికి ప్రభుత్వం అదనపు బాధ్యతలు అప్పగించింది. మరోవైపు విక్రమ సింహపురి వర్సిటీ రిజిస్ట్రార్ పదవికి రామచంద్రారెడ్డి రాజీనామా చేసి కడపలోని వైవీయూలో ప్రొఫెసర్గా చేరారు.

## 10వ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన పదిమంది విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: సామాజిక సేవ కార్యక్రమాలు చేపట్టడంలో జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం ప్రతినిధులు మందంజలో ఉండటం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. కామారెడ్డి పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో శనివారం 10వ తరగతిలో 10/10 జీపీఏ సాధించిన పదిమంది విద్యార్థులకు నగదు ప్రోత్సాకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథి హాజరై మాట్లాడారు. ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున నగదు ప్రోత్సాకాలను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు పోటీపడి చదివి ఉత్తమ ప్రతిభ కనబరచాలనే ఉద్దేశంతో ఐదేళ్ల క్రితం విశ్రాంతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నగదు పురస్కారాలు అందజేస్తున్నారని చెప్పారు. విశ్రాంత ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో ప్రతినిధులు ఆరోగ్య శిబిరాలు, నేత్ర వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సామాజిక సేవలు చేస్తున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు ఇష్టపడి చదివి ఉన్నత రంగాల్లో రాణించాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రాజు, మండల విద్యాశాఖ అధికారి ఎల్లయ్య, విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు నిట్టు విట్టల్ రావు, కార్యదర్శి బి.గంగా గౌడ్, కోశాధికారి మల్లేశం, ప్రతినిధులు ఉపేందర్, సలావుద్దీన్ పాల్గొన్నారు.

## భీంగల్ నూతన సి ఐ.ను సన్మానించిన యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు




తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 29 : నిజామాబాద్ జిల్లా భీంగల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీ.ఐ. పి .నవీన్ ను భీంగల్ యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు కలిసి పరిచయం చేసుకొని శుభాకాంక్షలు, అభినందనలు తెలియజేశారు. అంతేగాకుండా శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు నాగేంద్రబాబు, శ్రీరామ్ రవి, బెజ్జోరా భాస్కర్ బాచి , విక్రం ,భోజ రాకేష్, పిప్రి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు అరిగెల జనార్ధన్, వెన్నెల సందీప్, గొల్ల , పలువురు కాంగ్రెస్ నాయకులు నూతనంగా బాధ్యతలు చేపట్టిన భీంగల్ సి.ఐ.పి. నవీన్ ను అభినందిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎస్పీ ఆదేశాల మేరకు దేవునిపల్లి ఎస్సై రాజు వాహనాల స్పెషల్ డ్రైవ్

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: జిల్లా ఎస్పీ సింధు శర్మ ఆదేశాల మేరకు దేవునిపల్లి ఎస్సై రాజు ఆధ్వర్యంలో దేవునిపల్లి పోలీసులు ప్రత్యక్ష డ్రైవ్ లో భాగంగా వాహనాల తనిఖీలు చేప ట్టారు నెంబర్ ప్లేట్ లేని 30 ద్విచక్ర వాహనాలు కార్లు ఆటోలు బైకులు నంబర్ ప్లేట్ సరిగ్గా లేని వాహ నాలని జప్తు చేసుకొని నెంబర్ పేర్లు బిగించి అప్పగించడం జరిగిందని దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు



## ఉద్యోగి ఉద్యోగ జీవితంలో పదవి విరమణ అనేది సహజం.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్.బాలస్వామి మాట్లాడుతూ 1989 లో పోలీసు శాఖలో ఎ.ఆర్ పోలీసు కానిస్టేబుల్ నియామకమై,35 సంవత్సరాలుగా ఉమ్మడి మెదక్ జిల్లాలో తనకు ఇచ్చిన విధులను సక్రమంగా నిర్వహిస్తూ అధికారుల మన్ననలు పొందారని,తాను మక్తమాసాన్పల్లి, సంగారెడ్డి రూరల్, చరాక్పల్లి, కంగ్టి, కోహిర్, వెల్దుర్తి, టేక్మాల్ ప్రస్తుతము రేగోడ్ పోలీస్ స్టేషన్ లలో వారందించిన సేవలకు గాను సేవా పతకం, కాష్ రివార్డ్స్ అందుకోవడం జరిగింది. సర్వీస్ మొత్తంలో ఎ చిన్న రిమార్క్ లేకుండా అంచలంచాలుగా పదోన్నతి పొంది సివిల్ హెడ్ కానిస్టేబుల్ గా శనివారం పదవి విరమణ చేస్తున్నారని అన్నారు. వారు పోలీసు శాఖకు అందించిన సేవలు మరువలేనివని వారి సేవలను కొనియాడారు. రిటైర్మెంట్ అనంతరం పోలీసు శాఖ నుండి రావలసిన అన్నిరకాల రిటైర్మెంట్ బెన్ఫిట్స్ సకాలంలో అందేవిధంగా చూస్తామన్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ఇవ్వాలని, మిగిలిన శేష జీవితం అతని కుటుంబంతో సంతోషంగా గడపాలని కోరుకుంటున్నాను అన్నారు. పోలీస్ శాఖ తరపున మీకు, మీ కుటుంబాలకు ఎల్లవేళలా సహాయం, సహకారం అందింస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లాఅదనపు ఎస్పీ అడ్మిన్ మహేందర్,ఏవో లక్ష్మిలావణ్యలతా, సూపరింటెండెంట్ వలియా,ఎస్.బి.సిఐ. సందీప్ రెడ్డి ,అల్లాదుర్గ్ సిఐ.రేణుకా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల్లో నీట్-పీజీ పరీక్ష షెడ్యూల్

నీట్-పీజీ 2024 కొత్త షెడ్యూల్‌ను రెండు రోజుల్లో ప్రకటిస్తామని కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ప్రకటించారు. పేపర్ లీక్ కేసులో సీబీఐ విచారణ కొనసాగుతుందని చెప్పారు. పలు పరీక్షల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలతో ముందుగానే నీట్-పీజీని రద్దు చేసిన సంగతి తెలిసిందే. మరోవైపు యూజీసీ-నెట్ పరీక్ష జరిగిన తర్వాతి రోజు రద్దు చేయగా ఆగస్టు 21, సెప్టెంబర్ 4న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు.

## మూడవరోజు జాతీయ సమైక్యత శిబిరంలో పాల్గొన్న నేషనల్ యునైటెడ్ యూత్ ప్రాజెక్ట్ చైర్మన్ టీ వెంకటేశ్వర్లు



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: భాగంగా కామారెడ్డి జిల్లాలోని దోమకొండ కోటకు 14 రాష్ట్రాల సంబంధించిన 250 మంది పైగా పాల్గొనడం జరిగిందని నేషనల్ యునైటెడ్ యూత్ ప్రాజెక్ట్ చైర్మన్ టీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. అంతకముందు జిల్లా యువజన మరియు క్రీడల శాఖ అధికారి శ్రీ.వై దామోదర్ సర్ విహారయాత్ర కోసం కళాభారతి నుండి వాహనాల ముందు జండా ఊపి ప్రారంభించారు. నేషనల్ యునైటెడ్ యూత్ ప్రాజెక్ట్ చైర్మన్ ఈ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... విహారయాత్ర కోసం ఐదు బస్సులలో 250 మందికి పైగా దోమకొండ లోని శివాలయం తో పాటు హనుమాన్ టెంపుల్ కూడా సందర్శించడం జరిగింది. దోమకొండ కోటలోని నిర్వాహకులు వివరిస్తూ కోటకు సంబంధించిన చరిత్ర మరియు దాని విశిష్టత ఏ విధంగా నిర్మాణమైందో తదితర వివరాలను క్లుప్తంగా తెలియజేయడం జరిగింది.అలాగే దోమకొండ కోట తెలంగాణలోని ప్రాచీన సంస్థానాల్లో ఒకటి అని ఈ కోటలో మహాదేవుని ఆలయం తో పాటు కాకతీయుల కాలంలో ఆలయానికి రాణి రుద్రమదేవి వచ్చి పూజలు చేసి వెళ్లినట్లు శాసనంలో ఉంది అని పేర్కొన్నారు. కామినేని వంశస్తులు మరమ్మతులు చేపట్టిన తర్వాత వారి రాజఠీవికి నిలువెత్తు నిదర్శనంగా మారింది. దోమకొండ కోట ఆసియా-పసిఫిక్ కల్చరల్ కన్జర్వేషన్‌కు సంబంధించి యునెస్కో అవార్డు రావడంతో దోమకొండ కోట మరింత పర్యాటక




శోభను సంతరించుకున్నాయి . కామినేని వంశస్తులు దానికి తగిన సహకారం అందిస్తున్నారు అని నిర్వాహకులు పేర్కొన్నారు. అలాగే జంగంపల్లిలోని కృష్ణ మందిరాన్ని కూడా సందర్శించి దేవయానికి సంబంధించిన అర్చకులు హారతిని ఇస్తూ తీర్థ ప్రసాదాలు అందరికీ ఇవ్వడం జరిగింది. ఈ సందర్శనకు వెళ్లిన రాష్ట్రాలు తెలంగాణ, ఒరిస్సా బీహార్, ఛత్తీస్గడ్, కర్ణాటక అస్సాం , రాజస్థాన్, వెస్ట్ బెంగాల్, హర్యానా, కేరళ, త్రిపుర ,మధ్యప్రదేశ్, పాండిచ్చేరి తదితర రాష్ట్రాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కోఆర్డినేటర్ అల్లే శ్రీనివాస్,నిహారిక, రాజ్ కుమార్ మల్కం దత్తాద్రి, పాపాలి, జయశ్రీ ,పవన్, పరశురామ్ , చందు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారుల మొహంలో చిరునవ్వులు చిందించేలా చేద్దాం.

- నిస్సహాయత లేని చిరునవ్వులే మన లక్ష్యం.
- బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకు ప్రతి ఒక్కరు సహకరించాలి.
- ఆపరేషన్ ముస్కాన్- ఎక్స్ నిర్వహణ గురించి సమీక్ష సమావేశం.



తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: చిన్న పిల్లల్ని ఎవరైనా వెట్టిచాకిరి గురి చేస్తే వారిపై క్రిమినల్ కేసులు నమోదు బాలల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాల సమన్వయంతో పనిచేసి చిన్నారులను బాల్యాన్ని కాపాడుదాం జిల్లా ఎస్పీ డాక్టర్ .బాలస్వామి మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి ఆధ్వర్యంలో జూలై 1 నుండి 31-07-2024 వరకు నిర్వహించే ఆపరేషన్ ముస్కాన్ ఆపరేషన్ ముస్కాన్-ఎక్స్ లో జిల్లా పోలీస్ బృందం, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, లేబర్ డిపార్ట్మెంట్, ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ డిపార్ట్మెంట్, వివిధ డిపార్ట్మెంటు అధికారులు మరియు సిబ్బందితో జిల్లా ఎస్పీ డాక్టర్ .బాలస్వామి ఐ. జిల్లా పోలీస్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్. బాలస్వామి మాట్లాడుతూ బాలల ఉజ్వల భవిష్యత్తు నిర్మాణంలో సమాజంలోని ప్రతిఒక్కరు భాగస్వామ్యం కావాలని, అన్ని ప్రభుత్వ విభాగాలతో పాటు స్వచ్ఛంధ సంస్థలు సమన్వయంతో కలిసి పనిచేసి వెట్టిచాకిరీ నుండి చిన్నారులను రక్షించి వారి బాల్యాన్ని కాపాడుకుందామని అన్నారు.



18 సంవత్సరాల లోపు తప్పిపోయిన, వివిధ రకాల బాలకార్మికులు వారు గొర్రెల, పశువుల కాపరులుగా, కిరాణం షాప్ లలో, మెకానిక్ షాపులలో, హొటళ్లలో పనిచేస్తూ వదిలివేయబడిన పిల్లలు రోడ్డుపై భిక్షాటన చేస్తున్న పిల్లలు బాలకార్మికులుగా పని చేస్తున్నపిల్లలు ఉన్నట్లయితే అలాంటి వారిని గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చి అప్పగించడం, లేదా స్టేట్ హొమ్ కు పంపించడం జరుగుతుందిని చిన్న పిల్లలతో ఎవరైనా బలవంతంగా బిక్షాట మరియు వెట్టి చాకిరీ చేయించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడానికి ప్రత్యేకంగా జిల్లాలోని రెండు సబ్ డివిజన్ లకు గాను రెండు ఆపరేషన్ ముస్కాన్ బృందాలను నియమించడం జరిగిందని తెలిపారు. వీరితో పాటు వివిధ డిపార్ట్మెంట్ అధికారులు సంయుక్తంగా దాడులు నిర్వహించాలని సూచించారు. బాలకార్మికులుగా పట్టుకున్న పిల్లలను స్టేట్ హోమ్ కు పంపించే ముందు జిల్లా మెడికల్ అధికారులతో వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వివిధ డిపార్ట్మెంట్ అధికారులు అందరూ కలిసి సమిష్టిగా ఆపరేషన్ ముస్కాన్ నిర్వహించి బాల కార్మికులు లేకుండా కట్టుదిట్టంగా విధులు నిర్వహించాలని సూచించారు. ప్రతి డిపార్ట్మెంట్ సంయుక్తంగా సమన్వయంతో విధులు నిర్వర్తించి జిల్లాలో బాల కార్మిక వ్యవస్థను నిర్మూలించాలని ఎస్పీ గారు తెలిపారు. చిన్నపిల్లలు వెట్టిచాకిరికి గురికాకుండా వారి మొహంలో చిరునవ్వులు చిందించేలా ప్రతి ఒక్కరూ తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని సూచించారు. ప్రజలు ఎవరైనా బాలకార్మికులను పనిలో పెట్టుకున్న, లేక వారితో బలవంతంగా పని చేయించిన, ఒంటరిగా బాధపడుతున్న బాలలను చూసినప్పుడు, ఆశ్రయం అవసరమైన, తప్పిపోయిన మరియు వదిలి వేయబడిన బాలలను చూసినప్పుడు, శారీరకంగా మానసిక మరియు లైంగిక దోపిడికి గురవుతున్న బాలలను చూసినప్పుడు, ఆర్థికంగా దోపిడీకి గురవుతున్న బాలకార్మికులను చూసినప్పుడు, హింసకు బెదిరింపులకు గురవుతున్న వీధి బాలలను చూసినప్పుడు, 1098 లేదా డయల్ 100, 112 కు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్.పి మహేందర్, డి.ఈ.ఓ రాధాకిషన్,రమాదేవి, మెదక్ ఆర్.డి.ఓ,జయ చంద్రారెడ్డి, తూప్రాన్ ఆర్.డి.ఓ, డాక్టర్ నవీన్ ఏవో డి ఎం హెచ్ ఓ, శ్రీ.సత్యేంద్ర ప్రసాద్ ఏ.ఎల్.వో ,రాజు ఏ.ఎల్.వో కరుణశీలడిసిపిఓ,శ్రీనివాస రావుఎస్.డబ్యు-డీసీపీడబ్యూ,శంకర్ గౌడ్ డబ్ల్యు సి డి వెంకట్ రామ్ రెడ్డి,బాల్ నర్సింలు ఉప్పలయ్య, నాగరాజు, సి.హెచ్ సతీష్ కుమార్ కార్పెడ్ ఎన్జీవో కలీద్ పంచాయత్ రాజ్ శాఖ, ఎన్.ఐ విఠల్, ఎన్.ఐ శ్రీనివాస్,నాగరాజు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థలు.. నియోజకవర్గ ప్రాథమిక సభ్యుల పదవీకాలం జూలై 4వ తారీఖు పూర్తి

తెలంగాణ కెరటం వనపర్తి జిల్లా ప్రతినిధి: వనపర్తి జిల్లా ఏర్పడ్డాక మొదటి జిల్లా పరిషత్ ప్రాదేశిక నియోజకవర్గం వనపర్తి జిల్లాను అభివృద్ధి పథంలో నడిపినందని రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జిల్లెల చిన్నా రెడ్డి కొనియాడారు. శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన చివరి సర్వ సభ్య సమావేశానికి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభితో కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు . ఈ సందర్భంగా డా. చిన్నా రెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ పరిపాలన సౌలభ్యం, సత్వర అభివృద్ధి కొరకు చిన్న జిల్లాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అందులో భాగంగానే వనపర్తి జిల్లాగా 2016లో ఏర్పడిందన్నారు. 2019 లో కొత్తగా ఏర్పడిన జిల్లా పరిషత్ అందులో ఎన్నికైన స్థానిక సంస్థల ప్రాదేశిక నియోజక వర్గ సభ్యులు వనపర్తి జిల్లా అభివృద్ధికి ఎంతగానో కృషి చేసారని కొనియాడారు. ఇంకా మిగిలిపోయిన అభివృద్ధి పనులకు తమ వంతు సహకారం అందించి రాష్ట్రంలోనే ఆదర్శవంతమైన జిల్లాగా అభివృద్ధి పరుస్తామని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వము విద్య, వైద్యం వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలియజేశారు. విద్యను అభివృద్ధి పరచడంలో భాగంగా అన్ని పాఠశాలలో విద్యార్థులకు ఉదయాన్నే అల్పాహారం, మధ్యాహ్నం భోజనం సాయంత్రం స్నాక్స్ ఇచ్చే విధంగా త్వరలోనే కార్యాచరణ చేపట్టడం జరుగుతుందన్నారు. డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేసేందుకు కార్యాచరణ ప్రారంభమైందని, రెండో దశలో మరిన్ని పోస్టులు భర్తీ చేసి విద్యా శాఖను బలోపేతం చేయడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఉపాధి కల్పించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం టాటా కన్సల్టెన్సీ తో ఒప్పందం చేసుకుని నైపుణ్య శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు చేస్తుందన్నారు. నైపుణ్యం ఉన్న విద్యార్థులు ఏ ప్రాంతంలోనైనా ఉపాధి పొందేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. వనపర్తి జిల్లాలో సైతం ఒక నైపుణ్య కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు అదేవిధంగా వైద్యశాఖ పై ప్రత్యేక దృష్టి సారించి అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో డాక్టర్లు, సిబ్బందిని నియమించి ప్రజలకు మెరుగైన వైద్యం అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేసేందుకు రిజర్వాయర్ కింద ఉన్న ప్రతి నిర్ధారిత ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తుందన్నారు. వనపర్తి జిల్లాలో ఇప్పుడు ఉన్న సాగునీటి పథకాలకు అప్పటి వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం ఒకేసారి ఏడువేల కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టుల ఏర్పాటుకు కృషి చేసిందన్నారు. ఆగస్టు 15 లోపు రైతుల రుణమాఫీ చేసి తీరుతుందని తెలియజేశారు. సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి మాట్లాడుతూ సమావేశము చాలా హుందాగా నిర్వహించారని అభినందించారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలను అన్ని జిల్లా అధికారులు, జిల్లా యంత్రాంగం నోట్ చేసుకోవడం జరిగిందని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. ప్రజాప్రతినిధులకు జిల్లా యంత్రాంగం ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలియజేశారు. మొదటి ప్రజా పరిషత్ కార్యవర్గ సభ్యులకు జులై 4 తో గడువు ముగుస్తున్నందున సభ్యులందరికీ తన శుభాకాంక్షలు తెలియజేసారు.

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఆర్ లోక్నాథ్ రెడ్డి మాట్లాడుతూ వనపర్తి జిల్లా మొదటి జిల్లా పరిషత్ కార్యవర్గానికి చైర్ పర్సన్ గా తనకు మొదటి అవకాశం రావడం పై సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా పరిషత్ చైర్పర్సన్ గా వనపర్తి జిల్లాకు అభివృద్ధి పథంలో నడిపేందుకు తన వంతు కృషి చేశానని అందుకు కార్యవర్గ సభ్యులు, జిల్లా అధికారులు ఎంతో సహకారం అందించారని అందుకు ధన్యవాదాలు తెలిపారు.



జిల్లా పరిషత్ చైర్మన్ గా జిల్లాలో సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఉదయమే 7 గంటలకు గ్రామాలలో పర్యటించి సమస్యలు తెలుసుకొని పరిష్కరించేందుకు కృషి చేశానని చెప్పారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పి సీఈవో వెంకటరెడ్డి సేవలను కొనియాడారు. వనపర్తి జిల్లాలో ఎనలేని వనరులు ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని పార్టీలకతీతంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రంలోనే మొదటి స్థానంలో నిలిపేందుకు అందరం కలిసి సమన్వయంతో కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వైస్ జడ్పి చైర్ పర్సన్ వామన్ గౌడ్, జిల్లా పరిషత్ కార్యవర్గ సభ్యులు అయిదు సంవత్సరాల కాలంలో తమ మండలాల అభివృద్ధికి సహకారం అందించిన జడ్పి చైర్ పర్సన్, ప్రజా ప్రతినిధులు, అధికారులకు ఒక్కొక్కరుగా తమ ధన్యవాదాలు తెలిపారు. ఇంకా కొన్ని మిగిలిపోయిన సమస్యలను జిల్లా కలెక్టర్, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు దృష్టికి తీసుకువచ్చారు. వాటిని పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్, వైస్ చైర్ పర్సన్ వామన్ గౌడ్, జడ్పి సి. ఈ. ఓ యాదయ్య, కార్యవర్గ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు .

# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాలుగా సహకరిస్తా

**– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి**



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 29: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త వినేష్ సతీమణి ఆరోగ్య సమస్యతో ఆస్పత్రిలో చేరిన విషయాన్ని కార్యకర్తల ద్వారా సమాచారం అందుకున్న జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి స్వయంగా బాల్కొండ కాంగ్రెస్ కార్యకర్త వినేష్ కుటుంబానికి విచ్చేసి 5000 ఆర్థిక సాయం అందజేశారు. వినేష్ సతీమణి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉండి అన్ని విధాలుగా తన వంతు సహకారాలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఒక కుటుంబమని ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను అర్హులైన వారికి అందిస్తూ కృషి చేయాలని ఆయన కోరారు. కాంగ్రెస్ లో ప్రతి కార్యకర్తకు పార్టీ అధిష్టానం తో పాటు తాను కూడా జిల్లావ్యాప్తంగా ప్రతి కార్యకర్తకు వారి కుటుంబ సభ్యులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన అండగా నిలిచి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని మానాల మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గున్నాల వెంకటేష్ గౌడ్. మరియు మండల గ్రామ కాంగ్రెస్ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి ఎన్నో సేవలు చేసిన డి ఎస్ మరణం చాలా విషాదం

**– మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్**




తెలంగాణ కెరటం మెదక్ జిల్లా ప్రతినిధి :- బంజారాహిల్స్ లో మాజీ మంత్రి, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ పీసీసీ అధ్యక్షుడు డి. శ్రీనివాస్ గారి పార్థివ దేహానికి నివాళులు అర్పించిన మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరింపజేసిన కీలక నేతల్లో డి. శ్రీనివాస్ గారు ఒకరు అని స్మరించుకున్నారు. రాజకీయ దురంధుడు, ఉన్నత విద్యావంతుడు, బడుగుల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్లో డీఎస్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 2004,2009 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంలో రాజశేఖర్ రెడ్డితో కలిసి డీఎస్ కీలక పాత్ర పోషించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్కు డీఎస్ విశిష్ట సేవలు అందించారని తెలిపారు. డి.శ్రీనివాస్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పీసీసీ మాజీ అధ్యక్షుడు, మాజీ మంత్రి డి. శ్రీనివాస్ అకాల మృతి పట్ల మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ సంతాపం తెలిపారు. కాంగ్రెస్ పార్టీ భావజాలాన్ని తెలుగు రాష్ట్రాల్లో విస్తరింపజేసిన కీలక నేతల్లో డి. శ్రీనివాస్ గారు ఒకరు అని స్మరించుకున్నారు. రాజకీయ దురంధుడు, ఉన్నత విద్యావంతుడు, బడుగుల సంక్షేమం కోసం ఆయన కృషి చేశారని తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్లో డీఎస్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. 2004,2009 సంవత్సరాల్లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి తీసుకురావడంలో రాజశేఖర్ రెడ్డితో కలిసి డీఎస్ కీలక పాత్ర పోషించారు. సుదీర్ఘ కాలం కాంగ్రెస్కు డీఎస్ విశిష్ట సేవలు అందించారని తెలిపారు.

డి.శ్రీనివాస్ గారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

# కాంగ్రెస్ పార్టీ మాజీ పిసిసి అధ్యక్షులు మృతి తీరని లోటు



తెలంగాణ కెరటం బాల్కొండ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 29 : నిజామాబాద్ జిల్లా వేల్పూర్ మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ పిసిసి అధ్యక్షులు, రాష్ట్ర మాజీ మంత్రివర్యులు డి. శ్రీనివాస్ చిత్రపటానికి జ్యోతిని వెలిగించి పూలమాలలు వేసి వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. అనంతరం వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం నర్సారెడ్డి మాట్లాడుతూ.పిసిసి అధ్యక్షులుగా విధులు నిర్వర్తించి రాష్ట్రవ్యాప్తంగా, జిల్లావ్యాప్తంగా అటు ప్రజలకు సేవ చేస్తూ, ఇటు పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, కాంగ్రెస్ పార్టీ అధిష్టానం, రాష్ట్ర పార్టీ నేతల నాయకుల, కార్యకర్తల మెప్పు పొందిన ఏకైక నేత డి.శ్రీనివాసేనని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యవర్గ సభ్యులతోపాటు, నాయకులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. మాజీ పీసీసీ అధ్యక్షులు డి శ్రీనివాస్ ఆత్మకు శాంతి కలగాలని, ఆయన కుటుంబ సభ్యులకు ఆ భగవంతుడు మనోధైర్యం అందించాలని వేల్పూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు.

# మా నేతలపై పెట్టిన తప్పుడు కేసు పై హైకోర్టును ఆశ్రయిస్తాం.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 29): బిఎల్ఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసు పై హైకోర్టును ఆశ్రయిస్తాం అని!అవసరమైతే పరువు నష్టం కేసు వేయడానికి న్యాయ నిపుణులు సంప్రదిస్తాం అని బహుజన లెఫ్ట్ పార్టీ నాగర్ కర్నూలు జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షుడు వెలిమినేట్ శ్రీశైలం శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పూలే అంబేద్కర్ మార్క్సిజం ఒక నూతన ఆలోచన సైదాంతిక నిబద్ధతో నిత్యం ప్రజా సమస్యలపై ఉద్యమిస్తున్న సామాజిక విప్లవకవి రచయిత బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ పై పెట్టిన తప్పుడు కేసు పై విచారణ జరిపి కేసు ఎత్తివేయాలని, పోలీసు ఉన్నతాధికారులకు బహుజన లెఫ్ట్ పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిల్ పే పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎం గౌడ్, అధ్యక్షులు నాగర్ కర్నూల్ పంబలి బాలస్వామి, అనిల్ ,తదితర నాయకులు పాల్గొన్నారు.

# అశోక్ కుటుంబాన్ని అన్ని రకాలుగా ఆదుకుంటాం.




తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో వ్యవసాయ పొలం వద్ద శుక్రవారం గ్రామ శివారులో వ్యవసాయ పొలం వివాదంలో అతి దారుణంగా హత్యకు గురైన రాగుల అశోక్ కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అశోక్ కుటుంబాన్ని శనివారం సాయంత్రం పరామర్శించారు. వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇప్పిస్తానని ఆయన హామీ ఇచ్చారు.

# జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**–చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్**




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: జిల్లాలో పెండింగ్ లో ఉన్న ధరణి దరఖాస్తులను రానున్న 10 రోజులలో పరిష్కరించాలని చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్,జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. శనివారం హైదరాబాద్ సీసీఎల్ఏ కార్యాలయం నుంచి పెండింగ్ ధరణి సమస్యల పరిష్కారం పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ నిర్వహించారు.జూన్ 15 నుంచి జూన్ 28 వరకు పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారానికి తీసుకున్న చర్యల పై జిల్లాల వారీగా అడిగి తెలుసుకున్నారు.




రికార్డులు పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసిన తర్వాత సంబంధిత దరఖాస్తుల ఆన్ లైన్ లో అప్ డేట్ చేసి పరిష్కరించాలని అన్నారు. నవీన్ మిట్టల్,చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ మాట్లాడుతూ పెండింగ్ ధరణి దరఖాస్తుల పరిష్కారం పై సీఎం రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. జిల్లా కలెక్టర్ల బదిలీల నేపథ్యంలో కొంత నెమ్మదించిన ప్రక్రియ ను వేగవంతం చేయాలని అన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, పెండింగ్ దరఖాస్తులను 10 రోజుల వ్యవధిలో పరిష్కరించాలని సూచించారు. జిల్లాలో దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ , రికార్డుల పరిశీలన పూర్తవుతున్న నేపథ్యంలో సంబంధిత దరఖాస్తులను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో అప్ డేట్ చేస్తూ డిస్పోస్ చేయాలని అన్నారు. ఆర్ఎస్ఆర్ లిమిట్, మిస్సింగ్ సర్వే నెంబర్లు, సక్సెషన్ , మ్యూటేషన్, మొదలగు వివిధ సమస్యల పరిష్కారానికి అనుసరించాల్సిన పద్ధతుల పై అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల కోసం సమీకృత గురుకుల విద్యా సంస్థ ఏర్పాటుకు అనుకూలంగా 20 ఎకరాల స్థలాన్ని గుర్తించాలని అన్నారు.ఆధార్ బయోమెట్రిక్ వేలి ముద్ర స్వీకరణ సంబంధించి ఎల్ వో పరికరాల వినియోగ గడువు ముగుస్తున్న నేపథ్యంలో జిల్లాలకు ఎల్ –1 బయోమెట్రిక్ పరికరాలు పంపడం జరిగిందని, వీటిని సరిగ్గా రీప్లేస్ చేయాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీవోలు రంగనాథ్ రావు, ప్రభాకర్, రమేష్ రాథోడ్, ఏవో మసూర్ అహ్మద్, పర్యవేక్షకులు ఉమలత, సరళ, స్వప్న పాల్గొన్నారు.


# చెరువులను తోడేస్తున్నగుంటనక్కలు.





తెలంగాణ కెరటం, ఉమ్మడి మెదక్ జిల్లా, ప్రధాన ప్రతినిధి జూన్ 29: మెదక్ జిల్లా రామాయంపేట మండల కేంద్రంలో మల్లే చెరువు శిఖం లో రైతుల పేరు మీద అక్రమార్కులు రైతుల పేరు చెప్పుకొని అక్రమ దందా నిర్వహిస్తున్నారని ఎన్ని దరఖాస్తులు ఇచ్చిన నిలువరించాల్సిన అధికారులు నిమ్మకు నీరెత్తిన విధంగా వ్యవహరించడం జరుగుతుందని అంటున్నారు. జరిగిందంతా జరిగిపోయే వరకు చూస్తూ ఎవరు మాకు ఇన్ఫోర్మ్ చేయలేదని అనడం అధికారులు అనడం అనడం ఎంతవరకు సమంజసం? ఇలా రైతుల పాలిట యమపాషాలుగా తయారవుతున్న రెవెన్యూ ఇలా భూ వివాదం జరిగినందుకే లక్ష్మాపూర్ లో ఇలాంటి చిన్న చిన్న తప్పిదాల వల్లనే ప్రాణం తీశారు. కానీ వీటన్నింటినీ అరికట్టే బాధ్యత రెవెన్యూ అధికారులు కాదా ?డబ్బులు ఇస్తే ఏ పనైనా ఇట్టే చక్కబెడతారు కానీ కళ్ళ ముందు జరిగే ఇలాంటి దృశ్యాలు ఎన్నో ఆపడం ఎప్పుడో?

# జీరో బిల్లును జాయిన్ చేయాలని ఎంపీటీసీ కొరివి నీరజ డిమాండ్.




తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: జీరో బిల్లును జారీ చేయాలని ప్రజా పాలన సంబంధించింది. సబ్మిట్ చేశాము కరెంట్ వర్సెస్ బిల్లును కూడా ఎంట్రీ చేశాము. పట్టించుకున్న నాథుడు లేదుకొంతమందికే జీరో బిల్లు చేసి మిగతా మందికి వదిలేయడం జరిగింది. ప్రభుత్వం ఇప్పటికైనా అందర్నీ దృష్టిలో పెట్టుకొని ఏడు నెలల నుంచి ఎవరైతే కట్టలేరో వాళ్లను జీరో బిల్లుకు అమ్మ తీయాలని ఈ ఫస్ట్ లోపల ప్రతి ఇంటికి వెళ్లి తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి జీరో బిల్లు ఇవ్వాలని నర్సింలు మాట్లాడుతూ ఇప్పటికైనా ఫస్ట్ రాక ముందుకే ఈరోజు తేదీ 29 కావున ఈ లోపల్నే మళ్లీ బిల్లి కొట్టే వరకు జీరో బిల్లు వచ్చేటట్టు చూడాలి కొంతమందికి వచ్చాయి 4000 పైచిలుకు ఉంటే బిబిపేట మండలంలో 2500 మందికి అయినాయి ఇంకా 15 మందికి కాలేవు ఎలిజిబుల్ కాండేట్ ఉన్న వాళ్లకే చేయమని అడగడం జరుగుతుంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ లో తెల్ల రేషన్ కార్డు కలిగిన వారు జీరో విల్లు ఇస్తామని ప్రభుత్వం చెబుతూ ఏడు నెలల నుంచి ఇప్పటివరకు మాకు బిల్లు వస్తనే ఉంది దీన్ని ఎలా సాల్వ్ చేస్తారు ప్రజలు ఎంపీడీవో లాగిన్ లో ఉందని ఎంపీడీవో కు ఫిర్యాదు చేసిన మాకు పైనుంచి ఎలాంటి ఆదేశాలు రాలేనందున మీకు జీరో బిల్లు ఇవ్వడం కుదరదని ఎంపీడీవో అనడం తిరిగి కరెంట్ డిపార్ట్మెంట్ ఏఈ నీ కలిసి తెల్ల రేషన్ కార్డు ఉన్నవారికి అమౌంట్ ఎలా చెల్లిస్తున్నారని నర్సింలు అడుగుతూ మా చేతిలో కూడా ఏమీ లేదు పైనుంచి ఆదేశాలు వస్తేనే మేము జీరో బిల్లు చేయగలే ఎంపీడీవో దగ్గరికి వెళుతున్న ఇప్పటివరకు పరిష్కారం కాలేదు ఒకటో తారీకు రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు జనాలు తిరుడు తిరగడంతో మల్ల ఫస్ట్ వస్తున్నందున ఇప్పటికైనా జీరో బిల్లు జారీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది.

# మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం సహకరిస్తాం, ఉపాధి అవకాశాలను కల్పిస్తాం.




తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 29): మహిళలకు ఆర్థిక అభివృద్ధి కోసం సహకరిస్తామని వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. శనివారం నాగర్ కర్నూల్ జిల్లా బల్మూర్ మండలం కొండనాగుల గ్రామ%శీ% లో మాతృభూమి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రంలో గత మూడు నెలలుగా ఎంబ్రాయిడరి లో శిక్షణ పొందిన మహిళలకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాలా రోజులుగా మాతృభూమి సంస్థ ఆధ్వర్యంలో జరిగే సేవా కార్యక్రమాలు ఆదర్శనీయంగా ఉన్నాయని, కొండనాగుల గ్రామంలో మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో స్వయం ఉపాధి కల్పన కోసం ఎంబ్రాయిడరీ శిక్షణ ఇచ్చి అభివృద్ధి చేయడం చాలా అభినందనీయమని.ఇలాంటి అవకాశాలను మహిళలందరూ ఉపయోగించుకొని ముందుకెళ్లాలని, ఇలాంటి కార్యక్రమములు మరిన్ని మాతృభూమి సంస్థ అచ్చంపేట నియోజకవర్గం లో చేయడానికి ముందుకు వస్తే ప్రభుత్వపరంగా సహకరిస్తామని అలాగే నియోజకవర్గ కేంద్రంలో మాతృభూమి స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం నిర్మాణం కోసం సహకరిస్తామని తెలిపారు. మాతృభూమి ఫౌండర్ మంజుల రమాకాంత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా సిబిఎం ట్రస్టు చైర్మన్, అమ్రాబాద్ జెడ్పిటిసి డాక్టరు అనురాధ మాట్లాడుతూ. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే సమాజం అన్ని రంగాల్లో ముందుంటుందని, అలాగే రాబోయే రోజుల్లో టైలరింగ్ శిక్షణ కోసం మాతృభూమి సంస్థకు 10 కుట్టు మిషన్లను అందజేస్తామని తెలిపారు. బల్మూరు ఎంపీపీ శ్రీమతి అరుణ నరసింహారావు మాట్లాడుతూ మా కోరిక మేరకు ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేసిన ఫౌండర్ మంజులకి కృతజ్ఞత తెలిపారు. మాతృభూమి అధ్యక్షులు రమాకాంత్ సంస్థ ఉద్దేశాలను సంస్థ యొక్క లక్ష్యాలను వివరించారు, అనంతరం శిక్షణ పొందిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

మాతృభూమి ఆధ్వర్యంలో తయారుచేసిన బట్ట సంచులను ఎమ్మెల్యేకి అందజేశారు ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు విష్ణుమూర్తి, పుట్ట శ్రీనివాస్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మల్రెడ్డి వెంకటరెడ్డి, సీనియర్ నాయకులు శ్రీపతిరావు , నాయకులు మసన్న, రాంప్రసాద్, అశోక్, శంకర్ గౌడ్, మల్లయ్య, మహమూద్, మాతృభూమి ఫౌండర్ మంజుల, అధ్యక్షులు రమాకాంత్ , సిబ్బంది చెన్నకేశవులు, పార్వతమ్మ, చంద్రకళ, నస్రిన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం



ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాజధాని అమరావతిలో ప్రభుత్వ భవనాల నిర్మాణం కోసం 1,575 ఎకరాలను నోటిఫై చేస్తూ సీఆర్డీఏ ఉత్తర్వులు జారీ చేసింది. నేలపాడు, రాయపూడి, లింగాయపాలెం, శాఖమూరు, కొండరాజుపాలెం గ్రామాల్లో భూములను గుర్తించింది. సచివాలయం, అసెంబ్లీ, హైకోర్టు, ప్రజాప్రతినిధులు, అధికారుల క్వార్టర్స్ను నిర్మించనుంది.

ఇప్పటికే కొన్ని భవనాల నిర్మాణం మొదలవ్వగా.. మిగతా వాటిపై ప్రభుత్వం ఫోకస్ పెట్టింది.

# 100 డయల్ ఫిర్యాదు రాగానే అతి తొందరగా స్పందించాలి జిల్లా అడిషనల్ ఎస్పీ



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: వర్టికల్ శిక్షణలో బాగంగా జిల్లా పరిధిలోని పోలీస్ స్టేషన్లల్లో విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్ మరియు పెట్రోకారు సిబ్బందికి శిక్షణ ఇస్తున్న జిల్లా అడిషనల్ ఎస్పి (అడ్మిన్) కే. నరసింహారెడ్డి గారు ఈ సందర్బంగా జిల్లా అడిషనల్ ఎస్పి మాట్లాడుతూ ఫిర్యాదురావడంతో క్షణాల్లో స్పందించాల్సిన బాధ్యత బ్లూకోల్ట్స్ మరియు పెట్రోకారు సిబ్బందిపై వుందని వచ్చిన ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో దర్యాప్తు చేసి స్టేషన్ అధికారికి పూర్తి నివేదిక అందజేయడం ద్వారా బాధితులకు తగు న్యాయం కలుగుతుందని. తద్వారా ప్రజలకు పోలీసులపై గౌరవం పెరుగుతుందని. బ్లూకోల్ట్స్ మరియు పెట్రోకారు సిబ్బంది తమ పరిధిలో ముందస్తు సమాచారాన్ని సేకరించాల్సి వుంటుందని. ఇలాంటి ముందస్తు సమాచారం అధికారులకు చేరవేయడం ద్వారా నేరాల నియంత్రణతో పాటు శాంతి భద్రతలను పరిరక్షించుకోవచ్చని మరియు 100 డైల్ రాగానే వెంటనే స్పందిచాలని తెలిపారు. ఈ సమావేశంలో డిఎస్బి ఇన్స్పెక్టర్ జార్జ్, టౌన్ ఇన్స్పెక్టర్ చంద్ర శేకర్ రెడ్డి, బిచ్కుంద ఇన్స్పెక్టర్ నరేష్, పిసిఆర్ ఇన్స్పెక్టర్, మరియు బ్లూకోల్ట్స్ మరియు పెట్రోకారు సిబ్బంది పాల్గోన్నారు.

# బాలిక కిడ్నాప్ కేసును చేదించిన కామారెడ్డి పోలీసు బృందాలు..

కామారెడ్డి పట్టణం, జూన్ 29 (తెలంగాణ కెరటం): కామారెడ్డి జీవధాన్ హాస్పిటల్ ఎదురుగా కలియ స్వప్న, భర్త పేరు రాము అనే ఆమె తన చిన్న పాప అంజలి, (18 నెలల) తో కలిసి గత రెండు నెలల నుండి నివాసం ఉంటుంది. ఆమె భర్త రాము మచ్చ బొల్లారం లో అతని తల్లి వద్ద ఉంటాడు.. భార్య భర్తల మధ్య గొడవల కారణముగా వేరు వేరు గా ఉంటున్నారు. అయితే స్వప్న వాళ్ళ మామ అయిన గోలి రామచందర్ అనే వ్యక్తి, స్వప్న కూతురు అంజలి నీ చూడడానికి అప్పుడప్పుడు కామారెడ్డి కి వచ్చి పోతుండేవాడు. ఈ క్రమములోనే గోలి రామచందర్ అంజలిని ఎత్తుకెళ్లి, స్వప్నకి దూరం చేయాలని అనుకుని, జూన్ 28 రోజున మధ్యాహ్నం స్వప్న వద్దకు వచ్చి అంజలి నీ ఎత్తుకుని పారిపోతాడు.. ఈ విషయాన్ని గమనించిన స్వప్న సాయంత్రం పోలీస్ వారికి 100 నంబర్ ద్వారా తెలియచేయగా, వెంటనే కిడ్నాప్ కేసు నమోదు చేయడం జరిగింది. చిన్న పాప కిడ్నాప్ అయిన విషయములో కామారెడ్డి పట్టణ పోలీసు లు నాలుగు బృందాలుగా ఏర్పడి, దగ్గరలో ఉన్న సీసీ కెమెరాలు చెక్ చేస్తూ, నిందితుడు గోలి ఆ చిన్న పాప నీ రైల్వే స్టేషన్ కి తీసుకువెళ్ళి, అక్కడి నుండి రైల్ ఎక్కి పోయినట్లుగా గుర్తించడం జరిగింది. కామారెడ్డి పట్టణ సీఐ, సిబ్బందితో కలిసి కిడ్నాప్ అయిన్ చిన్న పాప నీ బొల్లారం రైల్వే స్టేషన్ లో నిందితుడు



గోలి రామచందర్ తో పాటుగా గుర్తించి, వెంటనే అతడ్ని అరెస్టు చేసి, తిరిగి చిన్న పాపని తన తల్లి అయిన స్వప్న కి అప్పగించడం జరిగింది. నిందితుడిని గౌరవ న్యాయస్థానం నందు హాజరుపర్చడం జరిగింది.. కేవలం 6 గం.లలో చిన్న పాప కిడ్నాప్ కేసుని ఛేదించి, తల్లి వద్దకి చేర్చిన పట్టణ పోలీస్ లని డీఎస్పీ కామారెడ్డి, జిల్లా ఎస్పీ అభినందించడం జరిగింది.

# బొలెరో వాహనం బోల్తా 25 మందికి గాయాలు.



తెలంగాణ కెరటం నాగర్ కర్నూల్ జిల్లా ప్రతినిధి (జూన్ 29): నాగర్ కర్నూల్ జిల్లా కొల్లాపూర్ తాలూకా కోడేరు మండలం మహాసముద్రం కోడేరు గ్రామాలకు చెందిన కూలీలను శనివారం వ్యవసాయ పనులకు తరలిస్తున్న బొలెరో వాహనం కోడేరు గ్రామ శివారులో ప్రమాదవశాత్తు అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో వాహనంలో ప్రయాణిస్తున్న 45 మంది కూలీల్లో 25 మందికి స్వల్ప గాయాలు అయ్యాయి. ముగ్గురు పరిస్థితి విషమంగా ఉండడంతో ప్రమాద స్థలం నుంచి క్షతగాత్రులను 108 వాహనంలో నాగర్ కర్నూల్ జిల్లా ఆసుపత్రికి తరలించారు. బొలెరో వాహనం ప్రమాదానికి కారణం వేగమే అని వాహనంలో ప్రయాణిస్తున్న మహిళలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు

# రామేశ్వర్ పల్లి ఎనిమల్ కేర్ సెంటర్ ను సందర్శించిన

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: కామారెడ్డి పట్టణం పరిధిలోని రామేశ్వర్ పల్లి ఎనిమల్ కేర్ సెంటర్ ను శనివారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సందర్శించారు. 182 కుక్కలకు పిల్లలు పుట్టకుండా శస్త్ర చికిత్సలు చేసినట్లు జిల్లా పశు వైద్యాధికారి సింహా రావు కలెక్టర్ కు తెలిపారు. గ్రామాల్లో కుక్కల సంతతి పెంచకుండా కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేస్తున్నట్లు చెప్పారు. ఎనిమల్ కేర్ సెంటర్ ఆవరణలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్ పర్సన్ ఇందూ ప్రియ, కమిషనర్ సుజాత, మున్సిపల్ కౌన్సిలర్లు, అధికారులు పాల్గొన్నారు.

# అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని భర్తని హతమార్చిన భార్యలికేసును ఛేదించి హంతకులను కోర్టులో హాజరపరిచిన పోలీసులు



తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్29): బిచ్చాల్ గ్రామానికి చెందిన 1. కొరిడే రేణుక భర్త అశోక్, వయస్సు: 36 సంవత్సరములు, కులం: ఈడిగ, 2. బదిగే అనిల్ తండ్రి చంద్రప్ప, వయస్సు: 27 సం.లు, కులం:ముదిరాజ్ లు అందాజ 6 నెలల నుండి అక్రమ సంబంధం పెట్టుకొని రేణుక తన భర్త కొరిడే అశోక్, హైదరాబాద్ లో పాప్కార్న్ అమ్ముకొని వచ్చిన డబ్బులను తన భార్య పిల్లలను పోషించేవాడు. అందాజ 5 నెలల నుండి అశోక్ హైదరాబాద్ నుండి తన ఇంటికి వచ్చి అప్పటి నుండి ఇక్కడే ఉండగా రేణుక, అనిల్ లకు మధ్య ఉన్న అక్రమ సంబంధం విషయంలో అశోక్ ఇక్కడే ఉండడంతో వారికి ఇబ్బంది ఏర్పడగ అశోక్ అడ్డ తొలగించుకుంటే వారి అక్రమ సంబందానికి ఎవరు అడ్డ ఉండరని తేది:12.06.2024 నాడు రాత్రి అశోక్ తన ఇంట్లో పడుకొని ఉండగ మధ్య రాత్రి సమయంలో రేణుక, అనిల్ లు ఇద్దరు కలిసి అశోక్ గొంతు పిసికి చంపి ఎవరికి అనుమానం రానట్లు మరుసటి రోజు ఉదయం అశోక్ మధ్యం ఎక్కువ తాగి చనిపోయినాడు అని నమ్మించి తేది: 13.06.2024 నాడు అందరి సమక్షంలో అంత్యక్రియలు పూర్తి చేసినారు.

తరవాత అశోక్ అన్న కొరిడే నర్సిములు కు తన తమ్ముని చావు పై అనుమానం కలిగి ?:18. 8.06.2024 నాడు దౌల్తాబాద్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరపగ కొరిడే రేణుక, బదిగే అనిల్ ఇద్దరు వారి అక్రమ సంబందం విషయంలో అడ్డు తొలగించుకోవడానికి అశోక్ ను చంప గా వారిని పోలీసు వారు పట్టుకొని వారిపై మర్డర్ కేసు చేసి ఈ రోజు కోర్టు కు పంపించాలని.కోడంగల్ సిఐ తెలిపారు.

# 23 వార్డ్ రాజీవ్ నగర్ కాలనీలో నోట్ బుక్స్ పంపిణీ

తెలంగాణ కెరటం కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 29: 23 అవార్డు రాజీవ్ నగర్ కాలనీ లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు అయినా తెలుగు మీడియం, ఉర్దూ మీడియం, ఇంగ్లీష్ మీడియం మరియు అంగన్వాడి సెంటర్ లోని సుమారు 200 మంది పేద పిల్లలకు వార్డు కౌన్సిలర్ అయిన తేజపు మానస ప్రసాద్ తన సొంత డబ్బులతో ఉచితంగా పలకలు, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్ ఇవ్వడం జరిగింది. ఈ నోట్ బుక్స్ ని కామారెడ్డి మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చేతుల మీదుగా పిల్లలకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు అయినా నాహీద్




ఫాతిమా స్కూల్ టీచర్స్ సుజాత మరియు పిల్లల యొక్క తల్లిదండ్రులు, నాయకులు కృష్ణ, ఇలియాస్, హర్షద్, హైమద్ కాలొని వాసులు పాల్గొన్నారు

# ఇంటర్ అడ్మీషన్ల గడువు పెంపు

దుబ్బాక:జూన్29,(తెలంగాణ కెరటం): రెగ్యులర్ ఇంటర్మీడియేట్ కళాశాలల్లో అడ్మీషన్ల గడువు 31 జులై వరకు పొడిగించినట్లు ఇంటర్ బోర్డు అధికారులు ఆదేశాలు జారీ చేసారు. ఈ నెల 30 తో మొదటి దశ అడ్మీషన్ల ముగింపు ఉ ండగా, బోర్డు ఆదేశాలతో జులై 1 నుండి రెండవ దశ అడ్మీషన్లు ప్రారంభం కానున్నాయి. రెండవ దశ అడ్మీషన్లలో భాగంగా 31 జులై వరకు ఇంటర్ అడ్మీషన్ల ప్రక్రియ కొనసాగనుంది.

# విద్యుత్ రంగానికి వన్నె తెచ్చిన వ్యక్తికి వీడ్కోలు

- తన ప్రాణమే వృత్తిగా నమ్మాడు
- ఎంతోమందికి ఉపాధి కల్పించిన గొప్ప మహానుభావుడు
- నేడు పదవి విరమణ చేయడం బాధాకరం
- డి ఈ రాజేష్, ఏడి రాజ మల్లేష్ సన్మానం



దుబ్బాక:జూన్29,(తెలంగాణ కెరటం): విద్యుత్ రంగంలో సకాలంలో అందుబాటులో ఉంటూ తనకంటూ ఒక మార్కును సంపాదించుకొని విద్యుత్ డిపార్ట్మెంట్ కి గొప్ప పేరు తెచ్చిన వ్యక్తి తోటరాజు అలాంటి వ్యక్తి నేడు పదవి విరమణ చేయడం చాలా బాధాకరంగా ఉందని డిఈ రాజేష్ ఏడి రాజ మల్లేశం లు అన్నారు. శనివారం రోజున తూప్రాన్ మండలం చండి సబ్ స్టేషన్ లో ఆయన పదవీ విరమణ సందర్భంగా శాలువతో సన్మానించి పుష్పగుచ్చని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సిద్దిపేట జిల్లా దుబ్బాక కు చెందిన వ్యక్తి తోటరాజు గత 34 సంవత్సరాలుగా విద్యుత్ డిపార్ట్మెంట్లో చిన్న స్థానం నుంచి ఎదిగి నేడు ఈ స్థాయికి చేరుకోవడం చాలా సంతోషకరంగా ఉ ందన్నారు. ఎంతోమందికి విద్యుత్ డిపార్ట్మెంట్లో ఉపాధి కల్పించి తనకంటూ ఒక గుర్తింపు తెచ్చుకొని నేడు పదవి విరమణ చేయడం చాలా బాధాకరంగా ఉందన్నారు. అతను 34 సంవత్సరాలుగా ఎన్నో గ్రామాల్లో తన సేవలు అందించాడని ఏ ఒక్క గ్రామంలో కూడా అతనిపై చిన్న రిమార్కు లేకుండా పనిచేయడం విద్యుత్ డిపార్ట్మెంట్ కె వన్నెతెచ్చిందన్నారు. ఆయనలో మంచితనం నేడు అతని కింద పనిచేస్తున్న వర్కర్లు కూడ ఆయనలా ఉండాలని వారు కోరుకోవడం చాలా సంతోషకరంగా ఉ ందన్నారు. ఇలాంటి వ్యక్తి ఎక్కడ ఉన్నా మంచిగా ఉండాలని ఆ భగవంతుని ఆశీస్సులు తనపై ఎల్లప్పుడూ ఉండాలని డిపార్ట్మెంట్ తరఫున కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈ దుర్గాప్రసాద్, లైన్ ఇన్స్పెక్టర్ ఆంజనేయులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ని అందించిన గౌరవ శాసన సభ్యులు శ్రీ డాక్టర్ పట్లోళ్ల సంజీవ రెడ్డి



తెలంగాణ కెరటం నారాయణఖేడ్ నియోజకవర్గం ప్రతినిధి జూన్ 29: సంగారెడ్డి జిల్లా నియోజకవర్గంలోని నగల్గిద్ద మండలంలోని కరస్ గుత్తి గ్రామానికి చెందిన సుభాష్ గత కొంత కాలంగా అనారోగ్యం తో బాధ పడుతున్నారు.కొన్ని రోజుల క్రితం నిమ్స్ ఆసుపత్రి లో చేరడం తో వైద్యానికి 2,50,000 రూపాయలు అవుతాయని గౌరవ శాసన సభ్యులకి చెప్పడం తో శాసన సభ్యులు బాధిత కుటుంబానికి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వచ్చే ని బాధిత కుటుంబానికి అందించారు అడగగానే సహాయం చేసినందుకు ధన్యవాదాలని సుభాష్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు

# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి



తెలంగాణ కెరటం చేర్యాల ప్రతినిధి జూన్ 29 : చేర్యాల పట్టణానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు మేడిశెట్టి బాలరాజు శనివారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందగా విషయం తెలుసుకున్న జనగామ డీసీసీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి బాలరాజు కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు.

అనంతరం మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి సంతాపం ప్రకటించారు. వారి వెంట మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పుర్మ ఆగం రెడ్డి, మాజీ కొమురవేల్లి దేవస్థాన చైర్మన్ ఆడెపు చంద్రయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంచాల చిరంజీవులు తదితరులు ఉన్నారు.

# గ్రామాలలో సిఎస్సి సెంటర్లు ఉండగా మహిళలకి మీసేవ కేంద్రాలు ఎందుకు సిఎస్సి సెంటర్లకు స్టేట్ సర్వీస్ లు ఇవ్వాలి. సి ఎస్ సి విఎల్ ఈ స్

తెలంగాణ కెరటం వికారాబాద్ జిల్లా క్రైమ్ ప్రతినిధి (జూన్29): వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామంలో గత కొన్ని సంవత్సరాలుగా సిఎస్సి ఈ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు అవసరమయ్యే కేంద్ర సర్వీస్ లను అందిస్తున్నాము అని సిఎస్ఇఎల్ఈలు అన్నారు. మాకు స్టేట్ సర్వీసులు ప్రొవైడ్ చేసి మీ సేవ కేంద్రాలు ఇవ్వగలరని డిమాండ్ చేస్తున్నాము. మహిళా సంఘాలకు మీసేవ కేంద్రాలు ఇస్తే ఎన్నో సంవత్సరాలుగా సిఎస్సి సెంటర్లో నిర్వహిస్తున్న మాకు కనీసం రెంటు కట్టలేని స్థితిలో కూడా సెంట్రల్ సర్వీస్ లో అందిస్తూ వస్తున్నాము ఇప్పుడు అది కాస్త లేకుండా ఉపాధి కోల్పోయి రోడ్డున పడాల్సి వస్తుందని వాపోయారు వి ఎల్ ఈ లు. కావున మమ్మల్ని గుర్తించి గ్రామంలో ఉన్న సిఎస్సి లకు మీసేవ కేంద్రాలు ఇస్తే ఇంకా ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తామని అంటున్నారు. దీనిపైన సీఎం రేవంత్ రెడ్డి మమ్మల్ని గుర్తించి సీఎస్సీలు లేని గ్రామాలలో మహిళా సంఘాలకు మీసేవ కేంద్రాలు ఇవ్వాలని ఉన్న ప్రతి గ్రామంలో సిఎస్సి సెంటర్లకే మీ సేవలో అందించాలని కోరుతున్నాము అని జిల్లావ్యాప్తంగా ఉన్న వీఎల్ ఈ లు కోరడమైనది.

# ప్రయాణికులకు అదిరిపోయే శుభవార్త

ఉమ్మడి విశాఖపట్నం జిల్లావాసులకు అదిరిపోయే శుభవార్త. శనివారం నుంచి ఆగనంపూడి టోల్ గేట్ రుసుమును ఆర్టీసీ బస్సు ఛార్జీల్లో టికెట్ నుంచి తొలగిస్తున్నట్లు అనకాపల్లి జిల్లా ప్రజా రవాణాధికారి పద్మావతి తెలిపారు.

కొన్ని సిటీ బస్సుల్లో అప్పటికప్పుడు తొలగింపు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆల్లైన్‌లో తొలగింపు ప్రక్రియ పూర్తి స్థాయిలో అమల్లోకి వస్తుందన్నారు.

# ఫేమస్ రెస్టారెంట్ బిర్యానీలో సేఫ్టీ పిన్

హైదరాబాద్ మణికొండలోని మెహ్ఫిల్ రెస్టారెంట్‌లో మహిళలు పెట్టుకునే సేఫ్టీ పిన్ వచ్చింది. ఓ వ్యక్తి శనివారం మధ్యాహ్నం ఆన్‌లైన్ ద్వారా బిర్యానీ ఆర్డర్ చేసి తింటుండగా పిన్ కనబడింది.
దీంతో ఫుడ్ సేఫ్టీ అధికారులు, పోలీసులు, జీహెచ్ఎంసీ అధికారులను ట్యాగ్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టు చేయడంతో అది కాస్త వైరలవుతోంది

. ఇది చూసిన వారంతా బిర్యానీ తినాలంటేనే భయమేస్తోందని అంటున్నారు.

Edited, Printed Published & Owned by **KUKKLA RAJU**, Printed at: **VARNITHA PRINTING PRESS**, 6 49/99, BEEDI WORKS COLONY, ADLOOR, KAMAREDDY DISTRICT 503111. TELANGANA STATE, Published at 3 22/76, ANNARAM VILLAGE, RAMAREDDY MANDAL, KAMAREDDY DISTRICT 503144, TELANGANA STATE, EDITOR: **KUKKLA RAJU**. **RNI NO TELTEL/2022/82307** Cell: 9032191112 **Email:** telanganakeratamnewspaper@gmail.com https://telanganakeratam.net